RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com   అక్షరనిజం నగరనిజం   తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 82 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 14 శనివారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఎస్.బి.పల్లి గ్రామంలో పుస్తకాలను పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ ఆంబటి ప్రభాకర్






షాద్‌గర్ ప్రతినిధి జూన్ 13 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని ఎస్.బి.పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్. తన సొంత ఖర్చులతో 1 నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం పుస్తకాలను పంపిణీ చేసి, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ, "నేటి పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ విద్య అత్యవసరం. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు ఇంగ్లీష్ మీడియం పుస్తకాలు కొనుక్కోవడానికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాను. చిన్నతనం నుండే ఇంగ్లీష్‌లో పట్టు సాధిస్తే, భవిష్యత్తులో ఉన్నత విద్యకు, ఉద్యోగ అవకాశాలకు అది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అలాగే స్కూలుకు వాలంటీర్ అవసరముంటే ఏర్పాటు చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఆ వాలంటీరుకు ప్రతి నెల జీతం ఇచ్చే బాధ్యత నాదని స్పష్టం చేశారు.ప్రభాకర్ చేసిన ఈ సేవను గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యావేత్తలు ఎంతగానో అభినందించారు. పుస్తకాలు అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. వారు ఉత్సాహంగా పుస్తకాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎమ్ ధనలక్ష్మి, టీచర్లు భారతి మాజీ సర్పంచ్ వెంకటయ్య, స్కూల్ చైర్మన్ దండు అమృత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగారం సురేష్ గౌడ్, సత్తయ్య, యాదయ్య, హనుమంతు, హరికృష్ణ,గోపి లక్ష్మారెడ్డి, మహేందర్, సిద్దు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



- **వీఐపీ విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**

రాజేంద్రనగర్, జూన్ 13(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ తిరుమల లో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా తిరుపతికి వెళ్లిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... శుక్రవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో స్వామి వారి దర్శనం చేసుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు కుటుంబ ఆయన సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... కుటుంబ సమేతంగా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంట ఆయన కూతురు అల్లుడుతో పాటు మనవడు మనవరాలు ఉన్నారు.

## ఎయిర్ పోర్ట్ కోసం భూములు ఇచ్చాం... రోడ్డు కోసం ఇండ్లు కూడా ఇవ్వాలా...?

- **గొల్లపల్లి లో 100 ఫీట్ల రోడ్డు వెడల్పు పై గ్రామస్తుల ఆగ్రహం**
- **గొల్లపల్లి మాజీ సర్పంచ్ జిట్టే సిద్ధులు ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ ను కలిసిన బాధితులు**
- **గొల్లపల్లిలో రోడ్డు విస్తరణ పరిధి తగ్గించాలని కమీషనర్ సుమన్ రావు కు విజ్ఞప్తి**



రాజేంద్రనగర్, జూన్ 13(నగరనిజం ప్రతినిధి): మొన్న శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం కోసం తమకు జీవనాధారమైన వ్యవసాయ పంట పొలాలను అప్పగించాం.... ఇప్పుడు రోడ్డు విస్తరణ పేరుతో ఉన్న ఇండ్లను కూలుస్తారా అంటూ గొల్లపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 100 ఫీట్ల రోడ్డు వెడల్పు పేరుతో తమ ఇండ్లను కూలిస్తే రోడ్డున పడతావని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శంషాబాద్ నేషనల్ హైవే నుండి గొల్లపల్లి మీదుగా తలపెట్టిన 100 ఫీట్ల రోడ్డు వెడల్పు విస్తరణ పరిధిని తగ్గించాలని కోరుతూ శుక్రవారంనాడు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు కు గొల్లపల్లి గ్రామస్తులు (రోడ్డు నిర్వాసిత బాధితులు) వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు గొల్లపల్లి మాజీ సర్పంచ్ జిట్టే సిద్దులు ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ కార్యాలయానికి వెళ్లిన బాధితులు... కమీషనర్ తో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ వద్ద 15 ఏళ్ల క్రితం నిర్మించిన రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఫలితంగా చిన్న గొల్లపల్లి, అనంతరెడ్డి గూడ, గల్వగూడ గ్రామాలు పూర్తిగా భూస్థాపితం అయ్యాయి. అంతేకాకుండా ఇక్కడి రైతులు తమకు జీవనాధారమైన వ్యవసాయ పంట పొలాలను విమానాశ్రయం నిర్మాణం కోసం అప్పగించారు. అయితే ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు శంషాబాద్ హుడా కాలనీ వద్ద ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయించింది. ఈ నేపథ్యంలో విమానాశ్రయం భూ సేకరణ అనంతరం మిగిలిన గొల్లపల్లి గ్రామంలో ప్రజలు ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే శంషాబాద్ నేషనల్ హైవే నుండి గొల్లపల్లి మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు ప్రస్తుతమున్న రోడ్డు విస్తరించేందుకు అధికారులు సన్నాహాలు మొదలుపెట్టారు. శంషాబాద్ విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కోల్డ్ స్టోరేజీలు వెలిశాయి. ఈ నేపథ్యంలో గొల్లపల్లి మీదుగా ప్రస్తుతం ఉన్న రోడ్డును 100 ఫీట్ల వెడల్పుతో విస్తరించడానికి అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే గొల్లపల్లి గ్రామం మీదుగా ఉన్న రోడ్డును 100 ఫీట్ల వెడల్పుతో విస్తరిస్తే తమకు నివసించేందుకు గూడు కూడా మిగలదని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తమకు జీవనాధారమైన పంట పొలాలను విమానాశ్రయం నిర్మాణం కోసం అప్పగించడం జరిగిందని, దీనివల్ల తమకు జీవనాధారం లేకుండా పోయిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా 100 ఫీట్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ చేపడితే తమకు కనీసం నివసించేందుకు ఇల్లు కూడా లేకుండా పోతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 100 ఫీట్లతో రోడ్డును విస్తరించకుండా 40 లేదా 50 ఫీట్ల మేర విస్తరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా రోడ్డు విస్తరణతో ఇండ్లు కోల్పోయిన వారికి తగిన రీతిలో నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ మేరకు గొల్లపల్లి మాజీ సర్పంచ్ జిట్టే సిద్దులు ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నేతలు గణేష్, న్యాయవాది కొండా గణేష్ గౌడ్, బాలరాజు గౌడ్ తదితర గ్రామస్తులు శుక్రవారం నాడు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అయితే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తానని కమీషనర్ సుమన్ రావు బాధితులకు హామీ ఇచ్చారు.



## తిరుపతి వెంకటేశ్వరుడిని దర్శించుకున్న అనేగౌని శ్రీకాంత్ గౌడ్

- **వీఐపీ విరామ సమయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి స్వామివారి దర్శనం**
- **వెంకన్న సన్నిధిలో శ్రీకాంత్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





రాజేంద్రనగర్, జూన్ 13(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాంగ్రెస్ నేత, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శుక్రవారం వేకువజామున రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి వీఐపీ విరామ సమయం లో శ్రీకాంత్ గౌడ్ స్వామివారి దర్శనం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన అనేగౌని శ్రీకాంత్ గౌడ్ నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా రెండోసారి ఎంపికయ్యారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనుచరుడిగా కొనసాగుతున్న శ్రీకాంత్ గౌడ్ శుక్రవారంనాడు పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ నేపథంలో తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వారికి ఆలయ వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు.

- **వెంకన్న సన్నిధిలో శ్రీకాంత్ గౌడ్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనే గౌని శ్రీకాంత్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. స్వామివారి ఆశీస్సులతో శ్రీకాంత్ గౌడ్ రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు. మరోవైపు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి వీఐపీ విరామ సమయంలో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని శ్రీకాంత్ గౌడ్ అనే గౌని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో తాను రెండోసారి నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎంపిక కావడం సంతోషంగా ఉందా అన్నారు. జీవితాంతం ప్రకాష్ గౌడ్ కు తాను రుణపడి ఉంటానని శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. శ్రీకాంత్ గౌడ్ తో పాటు రాజేంద్రప్రసాద్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఎం పోజిరెడ్డి, అనే గౌని శ్రీధర్ గౌడ్, చంద్రాన్ గుట్ట శ్రీనివాస్, ఎం ప్రవీణ్ గౌడ్, తదితరులు స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

## ఆవార్త అవాస్తవం : కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జూన్ 13 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) వరి ఎందుకు వేస్తున్నారు అని తనను వరి కొనుగోళ్ల సమస్యలపై సోమవారం ప్రజావాణిలో తనను కలిసేందుకు వచ్చిన రైతులను ప్రశ్నించినట్లు శుక్రవారం ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన వార్త పూర్తిగా అవాస్తవమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ప్రజావాణిలో తనను అలాంటి రైతులు ఎవరు కలవలేదని, ఇది పూర్తిగా అవాస్తవమని జిల్లా కలెక్టర్ నేడు ప్రచురించిన వార్తకు శుక్రవారం ఖండిస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు. వరిఎందుకు వేస్తున్నారు అని తనను వరి కొనుగోళ్ల సమస్యలపై సోమవారం ప్రజావాణిలో తనను కలిసేందుకు వచ్చిన రైతులను ప్రశ్నించినట్లు శుక్రవారం ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన వార్త పూర్తి అవాస్తమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఇలాంటి వార్తలను ప్రచురించే కన్నా ముందు తమ వివరణలను కోరాలని తెలిపినారు.

## మాజీ ఎఫ్.డి.సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు



- **తాజా మాజీ సర్పంచ్ మంగోల్ పుల్లోజి కిరణ్ కుమార్ చారి ఆధ్వర్యంలో**

కుకునూరు పల్లి మండలం, జూన్,13,(నగరనిజం): గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ , మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తన నివాసంలో కలిసి కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తాజా మాజీ మంగోల్ సర్పంచ్ పుల్లోజి కిరణ్ కుమార్ చారి. ఈ కార్యక్రమంలో మాత్ పల్లి తాజా మాజీ సర్పంచ్ బచ్చలి మహిపాల్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక
14 శనివారం,జూన్,2025

# నాగర్‌కర్నూల్‌లో చరిత్రాత్మక వరి ధాన్యం కొనుగోళ్లు






నాగర్ కర్నూల్ / నగరనిజం: నాగర్ కర్నూల్ జిల్లాలో 28,705 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ళు జరిగాయని, రైతుల ఖాతాల్లో నిర్ణిత సమయంలో నేరుగా రూ.335 కోట్లు జమ అయ్యాయి అని, జిల్లా చరిత్రలో ప్రథమంగా భారీ స్థాయిలో వరి కొనుగోలు, 232 కొనుగోలు కేంద్రాలు , 142 మిల్లులకు ధాన్యం తరలింపు,అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం, యాసంగిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. నాగర్కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రైతుల అభ్యున్నతి, సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు చేరవేయడంతో పాటు రైతుల కోసం నిరంతరం జిల్లా అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తోందని ఈ విషయంలో అన్నదాతలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో తనతో పాటు అధికారులు పని చేశారని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ జిల్లాలో 1 లక్షా 60 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరిగిందని, వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అయ్యిందని, రైతుల అవసరాలకు, విత్తనాల వినియోగానికి అవసరమైన మేరకు వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలో అనుకూలమైన వాతావరణం, సారవంతమైన నేలలు మరియు నీటి వనరులు సమృద్ధిగా ఉండడంతో వరి పంటల సాగు ఈ సంవత్సరం గణనీయంగా పెరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాచరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రప్రథమంగా పెద్ద మొత్తంలో వరి ధాన్యం నేరుగా రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని, అదే సమయంలో ధాన్యం డబ్బులను కూడా వారి ఖాతాల్లో జమ చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. అలాగే ముమ్ముందు రోజుల్లో కూడా అధికారులు, రైతుల సహకారం, సమన్వయంతో జిల్లాలో రైతులకు అన్ని రకాలుగా సేవలందించడం జరుగుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలో 232 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, కొనుగోలు కేంద్రాల నుండి నేరుగా జిల్లాలో ఉన్న 142 మిల్లులకు తరలింపు ప్రక్రియను పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంకా 10,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉందని, రానున్న రెండు మూడు రోజుల్లోనే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. యాసంగిలో వర్షాలు కురిసినప్పటికీ అందుకు ప్రత్యామ్నాయం ధాన్యం తడవకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు చివరి గింజ వరకు వడ్లను కొనుగోలు చేసి రైతులకు గతంలో కంటే ముందుగానే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభమైనప్పటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలను తాను సైతం ఆకస్మికంగా తనిఖీలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టామని ఈ విషయంలో రైతులు కూడా తమ తోడ్పాటునందించారని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. అన్నదాతల కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించిందన్నారు. ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు క్షేత్రస్థాయిలో స్వయంగా తాను పర్యటించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరుగుతోందని కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు.జిల్లాలో తాను పర్యటిస్తున్న సమయంలో రైతులు సైతం తమకు కొన్ని సలహాలు చేయగా వాటిని వెంటనే అమలు చేయడంతో పాటు రైతులకుఅవసరమైన సలహాలు, సూచనలు చేసినట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నేటి వరకు 28,705 మంది రైతుల నుండి 1 లక్ష 71 వేల 694 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, అందులో 26 వేల 314 మంది రైతులకు రూ. 335 కోట్లు ధాన్యం డబ్బులను నేరుగా నిర్దేశిత సమయంలో రైతుల ఖాతాలో జమ చేసినట్లు, అందులో మరో 239 మంది రైతులకు చెల్లించాల్సిన రూ. 60 కోట్లు కూడా త్వరితగతిన రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రప్రథమంగా పెద్ద మొత్తంలో వరి ధాన్యం నేరుగా రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. అదేసమయంలో ధాన్యం డబ్బులను కూడా వారి ఖాతాల్లో జమ చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ వివరించారు. అలాగే ముమ్ముందు రోజుల్లో కూడా అధికారులు, రైతుల సహకారం, సమన్వయంతో జిల్లాలో రైతులకు అన్ని రకాలుగా సేవలందించడం జరుగుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చివరి గింజ వరకు ధాన్యం కొనుగోళ్ళు చేయడం జరుగుతుందని ఈ విషయంలో రైతులు ఏమాత్రం అధైర్యపడరాదని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

# జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ ,13,(నగర నిజం): నూతనంగా నియమితులైన ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శుక్రవారం సాయంత్రం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి కండువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ పటిష్టతకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సూచించారు. అలాగే గతంలోని వివిధ సంఘటనలు, పరిచయాలను ఆయన గుర్తు చేస్తూ పార్టీ అభ్యున్నతికి సంబంధించి తన సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని త్వరలోనే కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయాలని సూచించినట్లు డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎఫ్‌డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

- ఘనంగా మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ ,13,(నగర నిజం): బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, తాజా మాజీ వైస్ చైర్మన్ జకీయుద్దీన్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా, యువజన అధ్యక్షుడు గడియారం స్వామి చారి,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జేజేల వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, హైదర్ పటేల్, దుర్గాప్రసాద్, అత్తెల్లి శ్రీనివాస్,అల్వాల బాలేష్, మల్లేశం, రహీం, పంబాల శివ, అహ్మద్, వాజిద్, రఘుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్, 13,(నగరనిజం): గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కొంపల్లిలో ఆయనను కలిసి గజమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆయన ప్రజానాయకుడు, నిత్యం ప్రజల కోసం, ప్రజల బాగు కోసం తపించే గొప్ప నాయకుడు అలుపెరుగని నాయకుడు గజ్వేల్ అప్నా టైగర్ మన ప్రతాపన్న ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరియు ఆ భగవంతుని ఆశీస్సులు ఏళ్లవేళలా అయనపై ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్, 16వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె వెంకటేష్, 3వ వార్డు అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, 16వ వార్డు అధ్యక్షులు డాకని బిక్షపతి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు మెతుకు సాయిబాబా, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గూండ్ర రామచంద్రం, కాటు కళ్యాణ్ ,రమేష్ యాదవ్, మెతుకు కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు

# టాస్కాకు జైకొట్టిన చౌల్లేరు వయోజనులు

- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్న అధ్యక్షుడు జయమోహనా చార్య
- రక్షణకు తగు చట్టాలు ఉన్నాయన్న ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి
- చౌల్లేరు టాస్కా పోస్టర్ల ఆవిష్కరణ లో దాదాపు 50 మంది వయోజనులు



యాదగిరిగుట్ట, జూన్ 13 (నగరనిజం న్యూస్ ) : వయోజనుల సం రక్షణకు ప్రభుత్వం ఎన్నో పథకాలు రూపొందించినప్పటికీ తగు ప్రచారం లేకపోవడంతో వాటి ప్రయోజనాలను వయోజనులు సంపూర్ణంగా పొందలేకపోతున్నారని , అందుకే టాస్కా విశేష ప్రచారానికి పూనుకుందని యాదగిరిగుట్ట మండల టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ) అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య అన్నారు.60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ( పురుషులు, స్త్రీలు ) దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించే సీనియర్ సిటిజన్స్ కార్డులను పొందాలని ఆయన సూచించారు.కుటుంబ సభ్యుల తోపాటు ప్రభుత్వ పథకాలు తోడైతే వృద్ధులకు ముసలితనం భారంగా మారబోదని , అన్ని విధాలుగా వయోజనులను ఆదుకోవాలని అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్యతో సహా ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి పభుత్వానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని చౌల్లేరు గ్రామంలో డాక్టర్ రాగి సహదేవ్, నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్ , గౌద యాదగిరిలతో కూడిన టాస్కా బృందం చట్టం పై వృద్ధుల్లో అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్సుల్లో, రైళ్లలో వృద్ధులకు చార్జీలో రాయితీ ఇవ్వాలని, ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించాలని, యాదగిరిగుట్ట లో 150 పడకల ఉచిత వృద్ధాశ్రమం నిర్మించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చౌల్లేరు గ్రామ అవగాహన కార్యక్రమంలో భువనగిరి నర్సయ్య, వడ్లకొండ పెంటయ్య, బోడ ప్రకాశ్ , రవ్వ రాములు, గంప రమేష్, చిల్ల రాములు, థామస్, తోటకూరి ఐలయ్య, వద్దిగల్ల బిక్షపతి, కొక్కలకొండ ఐలయ్య, వదిగల్ల దేవదాసు, బోదాసు పెంటయ్య , గడ్డమీది మల్లమ్మ, కొక్కలకొండ యాదమ్మ, భువనగిరి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. త్వరలో గ్రామ టాస్కా కమిటీని ఏర్పాటు చేసుకోవాలని గ్రామ వయోజనులు నిర్ణయించుకున్నారు.

# కేసీఆర్ తెలంగాణ జాతి పిత కాదదు

- నీతి మంతులు అయితే విచారణ ఎదుర్కోవాలి
- అవినీతి జరిగిందని తెలిసే విచారణకు..ఆదేశం: గజ్జల కాంతం



హైదరాబాద్ జూన్ 13 (నగరనిజం న్యూస్ ) బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు , ఆయన కుమారుడు కేటీఆర్ పై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గజ్జల కాంతం కామెంట్స్ చేశారు. శుక్రవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ తెలంగాణ జాతి పిత కాదని, కేసీఆర్‌ని విచారణకు ఎందుకు పిలవకూడదని ప్రశ్నించారు. నీతి మంతులు అయితే విచారణ ఎదుర్కోవాలన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో సారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఆయన ఇల్లు ముట్టడిస్తామని గజ్జల కాంతం అన్నారు.అవినీతి జరిగిందని తెలిసే విచారణకు..ఆదేశం రాష్ట్ర ముఖ్యంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజే కాళేశ్వరంపై విచారణ చేయిస్తామని మాట ఇచ్చారని, పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడే రేవంత్ రెడ్డి కాళేశ్వర ప్రాజెక్టులో జరిగిన అవినీతిని బయట పెట్టారని అన్నారు. బీఆర్ఎస్ అవినీతి భరింలేకనే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. అధికారులు, చీఫ్ ఇంజనీర్లను విచారణ చేసిన తర్వాతే అవినీతి జరిగిందని కమిటీ నిర్ధారించి కేసీఆర్‌ను విచారణకు పిలిచిందన్నారు.

# ప్రతీ ఒక్క పిల్లలను బడికిపంపిచాలి.. నిరక్షరాస్యతను దూరం చేయాలి

- ప్రజా సంకల్ప వేదికచైతన్య కమిటీవర్కింగ్ ప్రెసిడెంట్ రాముద్రి గోవింద రావు పిలుపు



విజయనగరం జూన్ 13 (నగరనిజం న్యూస్ )ప్రతీ ఒక్క పిల్లలను బడికిపం...పిచాలి నిరక్షరాస్యత తోచదువుకు దూరం తల్లి,తండ్రి బాల్యశీడి చెయ్యడం వలన ప్రభుత్వాలు మారినా కాలక్షేపంగా 1986 బాలకార్మిక చట్టం రోజు ఓ ఉపన్యాలకు పోటీపడడ పేపరువార్తల వరికే హంగామాగా దినోత్సవం జరుపుకోవడం చూస్తున్నామని బొబ్బిలి కి చెందినా సామాజిక సేవకులు ప్రజా సంకల్ప వేదికచైతన్య కమిటీవర్కింగ్ ప్రెసిడెంట్ రాముద్రి గోవింద రావు అన్నారు. అలా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా బాలకార్మికులకు సరైన ప్రణాళికతో వారి చదువుకొనేలా ప్రతీ ఇ%శీ%ట సర్వే చేసి వారి తల్లీ ,తండ్రికి చదువు వల్ల ప్రయోజనం చెప్పి పిల్లలను బడికి పంపించి సహకరిచాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఇందుకు ప్రభుత్వాలు భాధ్యత. ఉద్యోగులు అధికారుల శ్రద్ధ అవసర మన్నారు.కానీ సరైన సమాచారం తెలియక పిల్లలని పనిలో పెడితే డబ్బులు వస్తాయి మా కుటుంబానికి చేదోడు గా ఉంటాడు అని ఇలా పిల్లల బాల్యంలో బధిఖానా లో నిరక్షరాస్యులుగా బాల కార్మికులుగా వారి జీవితబ్రతుకులు చిద్ర మౌతున్నాయని రాముద్రి గోవింద రావు ఆవీదన వ్యక్తం చేసారు..14 సం.లోపు పిల్లలను ఎవరు పనిలో పెట్టుకొన్న ఆ యజమానులను బాల కార్మికులు చట్టం ప్రకారంజైలు,జరిమానాతో చర్యలు తీసుకోవాలి.బాధ్యతగా బాల కార్మికులు ను అధికారులు బడిలో చేర్పించిన నాడే వారికి విజ్ఞాన సంపదనిజమైన స్వాతంత్రం.బాల కార్మికులు కు సహాయపడి వారి కుటుంబ కళ్ళల్లో వెలుగులు నిపిన నాడేనిజమైన దినోత్సవమన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాటశాలలో దుబ్బలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



నిజామాబాద్ జూన్ 13 (నగరనిజం న్యూస్ )సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం లో భాగంగా నిజామా బాద్ నార్త్ కాంప్లెక్స్ ప్రభుత్వ ఉన్నత పాటశాల ప్రధానోపాద్యయులు టీ. శ్రీనివాస్ , మరియు ప్రాథమిక పాటశాల ప్రధానోపాద్యయులు ఆర్బివి రాజు దుబ్బలోని ప్రభుత్వ ప్రాథమిక పాటశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంమజూల మేడమ్, ఎలిజబెత్ రాణి మేడమ్,పార్వతమ్మ మేడమ్,సంతోషరాణి మేడమ్, అర్చన మేడమ్, లావణ్య మేడమ్ మరియు మోహనరెడ్డి గార్ల చేత పిల్లలచే అక్షరాభ్యాస కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

# రక్తదాత ప్రాణాలను కాపాడే వ్యక్తితో సమానం...డాక్టర్ లిల్లీ మేరి

**• (ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా )**

అత్యవసర పరిస్థితుల్లో మరొకరి ప్రాణం పోసేది రక్తదానం. దీనిని కృత్రిమంగా ఉత్పత్తి చేయడం సాధ్యపడదు. రక్తదానం ఒక పవిత్ర కార్య%శీ%. పోయిన ప్రాణాలను మనము ఎలాగో తీసుకురాలేము. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడే ప్రాణాలను ఒక్కోసారి సాటి మనిషి రక్తముతో కాపాడగల ము. ఇది రక్త దానము తోనే సాధ్యం. పుట్టినరోజులు, పెళ్లిరోజులు చేసుకుంటూ బంధుమిత్రులకు విందు ఇవ్వడం కంటే ఇలాంటి రోజులలో రక్తదానం చేయడం గొప్ప సంతృప్తినిస్తుంది. అయితే దురదృష్టవశాత్తు రక్తదానంపై ప్రజలలో ఇంకా సరైన అవగాహన లేదు. ఎన్నో అపోహలు వెంటాడుతున్నాయి. రక్తదానం చేస్తే లాభాలేంటి అనే అంశాలపై ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా డాక్టర్ పూదోట లిల్లీ మేరి, ప్రిన్సిపల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కొడంగల్ తో ప్రత్యేక కథనం..,విధి వంచితులకు, క్షతగాత్రులకు, ప్రమాదం బారిన పడి అల్లాడే వారిని బతికించడానికి ఇవ్వాల్సింది రక్తం. ఒకప్పుడు రక్తదానం చేయాలంటే భయపడేవారు. ఇప్పుడు రక్తం ఇవ్వడానికి ముందుకు వస్తుండడం శుభపరిణామం. రాష్ట్రంలో ఎంతోమంది దాతలు రక్త నిధి కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి రక్తం అందించి ఎంతో మంది అభాగ్యుల ప్రాణాలు నిలుపుతున్నారు. ప్రాణం నిలపడానికి అవసరమైన ఈ రక్తం గురించి చాలామందికి తెలియదు. అసలు రక్తదానం ఎందుకు చేయాలి. రక్తదానం చేయాలంటే ఎవరిని సంప్రదించాలి.

**• ఎవరు రక్తదానం చేయాలి :**

18 నుంచి 65 సంవత్సరాల లోపు ఉండి 45 కిలోల కంటే బరువు ఎక్కువగా ఉన్న ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చు. గతంలో రక్తదానం చేసి ఉంటే మూడు నెలల తర్వాత తిరిగి చేయవచ్చును. రక్తపోటు సాధారణ స్థితిలో ఉన్నవారు, గుండె జబ్బులు లేనివారు రక్తదానం చేయవచ్చును. రక్తదానం చేసినా చేయకపోయినా ప్రతి మనిషి రక్త%శీ%లోని జీవకణాల జీవిత కాలము నాలుగు నెలలు మాత్రమే. రక్తదానం చేసిన తర్వాత 24 గంటల లోగా ప్లాస్మా ఏర్పడుతుంది. నాలుగు వారాల్లోగా జీవ కణాలు ఏర్పడతాయి.

**• రక్త మార్పిడి ఎందుకు?**

రక్తంలో భాగంగా ఉండే కొన్ని అంశాలు తగ్గిన, శరీరంలో తగినంత రక్తం లేకపోయినా, రక్త మార్పిడి అవసరము. మన రాష్ట్రంలో అత్యవసరంగా రక్తాన్ని ఎక్కించాల్సిన కేసులు ఎక్కువ కావడం గమనార్హం. రక్తం అవసరమైన వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, రక్తహీనతతో బాధపడే వారికి, సికిల్ సెల్, తల సేమియా వంటి జన్యు సంబంధ వ్యాధులకు గురైనప్పుడు రక్తమార్పిడి తప్పనిసరి. తల సేమియా వ్యాధిగ్రస్తులకు హిమోగ్లోబిన్ తయారయ్యే జన్యువులు లోపిస్తాయి. వీరికి ప్రతి 20 రోజులకోసారి రక్త మార్పిడి జరగాలి. సికిల్ సెల్, అనీమియా వ్యాధిగ్రస్తులకు ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలోకి మారిపోయి రక్తప్రసరానికి ఆక్సిజన్ సరఫరాకు పనికి రాకుండా పోతాయి. కొంతమంది స్త్రీలలో ప్రసవం తర్వాత పోస్ట్ పార్టం హేమరేజ్ అనే సమస్య వస్తుంది. ఫలితంగా రక్తస్రావ సమస్యకు గురవుతారు. అలాంటి వారికి రక్తమార్పిడి అవసరం అవుతుంది.

**• రక్తము రకాలు:**

రక్తంలో నాలుగు గ్రూపులుంటాయి. ఏ, బి, ఓ, ఏబి ఆర్హెచ్ పాజిటివ్ లు, నాలుగు ఓ ప్లస్, ఎ ప్లస్, బి ప్లస్, ఏ బి ప్లస్ లు ఉంటాయి. ఆర్ హెచ్ నెగిటివ్ లు నాలుగు ఓ మైనస్, ఏమైనస్, బి మైనస్, ఏ బి మైనస్ గ్రూపుల వారు. నాలుగు గ్రూపుల వారికి రక్తదానం చేసే అవకాశంఉంటుంది. దేశ జనాభాలో రక్తము 1%ఒకటి నుంచి1.5% వరకు అవసరము అవుతుందని సర్వే రిపోర్ట్ లు తెలియజేస్తున్నాయి. కానీ రక్త సేకరణ మాత్రము 0.80% వరకు రక్తాన్ని సేకరిస్తున్నారు. అంటే మన జనాభాలో 0.20% మంది రక్తం దొరకగా మృత్యువాత పడుతున్నారని గణాంకాలు చెప్తున్నాయి. దీనిని బట్టి రక్తదాన ఆవశ్యకత ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశ జనాభాలో ప్రతి వంద మందిలో 400 నుంచి 450 మందికి ఓ ప్లస్ రక్తము, 200 నుంచి 250 మందికి ఏ ప్లస్ రక్తము, 200 నుంచి 250 మందికి బి ప్లస్ రక్తము, 70 నుంచి 80 మందికి ఏబి ప్లస్ రక్తము, ఒక శాతం చొప్పున నెగటివ్ గ్రూప్ రక్తము ఉంటుంది.

**• ఎర్ర రక్త కణాలు:**

రక్తంలో 40- 45 శాతం ఉంటాయి. ఊపిరితిత్తుల నుంచి శరీరంలోని కణాలన్ని%శీ%టికీ ఆక్సిజన్ తీసుకువెళ్తాయి. తిరిగి కార్బన్డయాక్సైడ్ ను ఊపిరితిత్తులకు మోసుకు వస్తాయి. రక్తము నుంచి వేరు చేసిన తర్వాత 30-35 రోజుల వరకు నిల్వ ఉంటాయి. వ్యాధులు రాకుండా రక్షించేది మాత్రం తెల్ల రక్త కణాలే.

**• ప్లాస్మా:**

రక్తంలో 55 నుంచి 60 శాతం వరకు ప్లాస్మాకణాలు ఉంటాయి. రక్తంలో ఉండే ద్రవరూపము ప్లాస్మా. ప్లాస్మాలో 92 శాతం నీరు, ఏడు శాతం ప్రోటీన్లు, ఒక శాతం ఖనిజాలు ఉంటాయి. దీని రక్తం నుంచి వేరు చేసిన తర్వాత ఒక ఏడాది వరకు నిల్వ చేయవచ్చు.

**• ప్లేట్లెట్స్ (రక్త కణాలు):**

రక్తము గడ్డ కట్టడానికి, వీటి పరిమాణం తగ్గితే రక్తస్రావాన్ని ఆపడం కష్టం. ప్లేట్లెట్స్ కణాలను తీసిన రోజే అవసరమైన వారికి ఎక్కిస్తారు.

**క్రయోప్రెసిపిటెట్ (ఫ్యాక్టర్-8):**

హిమోఫిలియా ఉన్నవారికి దీనిని ఎక్కిస్తారు. దీనికి గడ్డ కట్టించే స్వభావం ఉంటుంది.

**• రక్తదానం చేయాలనుకుంటే :**

హైదరాబాద్ నగరంలో సుమారు 150 కి పైగా రక్తనిధి కేంద్రాలున్న రక్తనిది సేకరణకు ప్రభుత్వ ఆసుపత్రులలో గల రక్తనిధి కేంద్రాలకుగాని, రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రాలకుగాని, అనుమతి పొందిన రక్త నిధి కేంద్రాలకు మాత్రమే ప్రభుత్వం సేకరణకు అనుమతినిచ్చింది..

**• రక్తం అవసరమైతే:**

రక్తం అవసరమైన వ్యక్తులు నగరంలోని అనుమతి పొందిన రక్తం కేంద్రాల నుంచి రక్తాన్ని తీసుకోవాలి. ప్రభుత్వ, రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగానూ మిగిలిన వ్యక్తులకు ఏ గ్రూపు రక్తం అయినా 1050 రూపాయలకు ఇస్తారు.డాక్టర్ పూదోట లిల్లీ మేరి, ప్రిన్సిపల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కొడంగల్ యందు విధులు నిర్వహిస్తూ, తన విధి నిర్వహణతో పాటు పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. లిల్లీ మేరి వృత్తి బోధన, ప్రవృత్తి రక్తదానం. ఆమె 1994 నుండి నేటి వరకు 31 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. ఆమె ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయునప్పుడు గర్భిణీ స్త్రీలు రక్తహీనతతో, ప్రసవ వేదనలో బాధపడుతున్నప్పుడు ఆ సమయంలో రక్తం ఇచ్చేవారు అందుబాటులో లేకపోవటంతో వారు మృతి చెందుతూ ఉండేవారు. ఆ ఘటన లిల్లీ మేరిని ఎంతగానో కదిలించింది. ఆపదలో ఉన్న వారికి రక్తం అవసరమని చిన్న వయసులోనే బలంగా నాటుకుపోయిన ఈ ఘటన రక్తదానానికి ఆమెను పురిగొలిపేలా చేసింది. మొదటిసారిగా 1994లో గాంధీ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి యందు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ఆమె నేటి వరకు తన సేవా కార్యక్రమాన్ని ఆపలేదు. ఒక్కోమారు ఏడాదిలో రెండు సార్లు రక్తదానం చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వ రక్తనిధి కేంద్రాలలో ఎక్కువ మార్లు రక్తదానం చేసినట్లు ఆమె తెలిపారు. అయితే ఆపదలో ఉన్న వారికి రక్తం అందించిన సందర్భాలలో వారి నుంచి దీవెనలను తీసుకోవడం తనకు గర్వంగా ఉంటుందని డాక్టర్ లిల్లీ మేరి చెబుతున్నారు. దీనిలో భాగంగా రోగులకు అవసరమయ్యే రక్తం కొరతను నివారించేందుకు గాను రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రము మరియు ప్రభుత్వ రక్తనిధి కేంద్రాల సహకారముతో కళాశాలలు, యువజన సంఘాలతో పాటు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల యందు స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నది. వారితో రక్తదానం చేయించడమే కాకుండా తాను కూడా స్వచ్ఛందంగా 31 సార్లు రక్తదానం చేసింది.రక్తదానం వల్ల ఉపయోగాలు ఎన్నో - డాక్టర్ లిల్లీ మేరి :- 1) రక్తదానం చేసిన ప్రతిసారి ముగ్గురు బాధితుల ప్రాణాలను మనం కాపాడినట్లే. (2) తరచూ రక్తదానం ఇవ్వటం వలన క్యాన్సర్ ముప్పు తప్పుతుంది. (3) సంవత్సరంలో ఒక్కసారైనా ఇస్తే గుండెపోటు ముప్పు 88% మేర తగ్గించుకోవచ్చు . (4) రక్తంలో ఉండే అధిక శాతం ఇనుము వల్ల రక్తనాళాలు పూడికపోయి గుండెపోటు ముప్పు ఉంటుంది. రక్తదానముతో ఈ ఇనుము నిల్వలు తగ్గుతాయి. తద్వారా కాలేయము ఆరోగ్యముగా బాగుంటుంది. . (5) ఎముక మజ్జ కొత్త ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేస్తుంది. (6) ఒక్కసారి రక్తదానం చేయడం వలన 650 కిలో క్యాలరీలు తగ్గినట్లే. ఈ ప్రక్రియ ద్వారా శరీర బరువు అదుపులోకి వస్తుంది. (7) ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందం కలుగుతుంది. ఇది వెలకట్టలేని సంతృప్తినిస్తుంది. కావున ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానం చేయవలసినదిగా కోరుచున్నాము.రక్తం ఇవ్వకున్నా ఎర్ర రక్త కణాలు తగ్గిపోతాయి :- ఎర్ర రక్త కణాల సగటు జీవిత కాలము 110 మొదలు 112 రోజులు. ఈ కాల వ్యవధి అనంతరం అవి శరీరంలో నశించిపోతాయి. వాటి స్థానములో కొత్తవి చేరతాయి. ఈ క్రమ విధానములో ప్రతి మానవునిలో ప్రాణం ఉన్నంత వరకు ఈ ప్రక్రియ జరుగుతూనే ఉంటుంది. కాబట్టి మీరు రక్త దానము చేయకపోయినా ఎర్ర రక్త కణాలు నశించిపోతాయి. కాబట్టి రక్తదానం చేయడమే మంచిది.మన శరీరంలో సహజంగా నశించిపోయేలా చేయటం కంటే రక్తదానం చేసి ప్రాణదాతలు కండి.

**• డాక్టర్ లిల్లీ మేరి కి 14 న రాష్ట్ర గవర్నర్ అవార్డు:**

ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా జూన్ 14 శనివారం నాడు రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా రాజ్ భవన్ యందు డాక్టర్ లిల్లీ మేరి కు స్వచ్ఛంద రక్తదాత అవార్డును అందుకోబోతున్నారు.

# సికింద్రాబాద్‌లో తెలంగాణా అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పాలి

**• తెలంగాణా ఉద్యమకారుల సమితీ ఛైర్మన్ బండి రమేష్**



సికింద్రాబాద్ జూన్ 13 (నగరనిజం న్యూస్ ): సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో తెలంగాణా అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు జరపాలని తెలంగాణా ఉద్యమకారుల సమితీ ఛైర్మన్ బండి రమేష్ సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీతాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో ఓ వినతి పత్రాన్ని పద్మారావు గౌడ్ కు అందించారు. తార్నాక - ఇఫ్లూ కూడలి మధ్య స్మారక స్థూపం ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని బండి రమేష్ తెలిపారు. ఈ అంశం పై సంబంధిత అధికారులతో సంప్రదించి తగిన నిర్ణయం తీసుకుంటామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# పేద వధువు వివాహానికి 'వెస్సో' సహాయం

ఏలూరు జూన్ 13 (నగరనిజం న్యూస్ )పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు పట్టణ నివాసి చిట్టూరి సత్యనారాయణ(64) గత మూడు సంవత్సరాలుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా మూత్రపు బ్యాగ్ తోనే తమ జీవనం కొనసాగిస్తున్నారు. ఆయన సతీమణి కూడా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి రెండవ మరియు మూడవ కుమార్తెలు ఇంట్లోనే బట్టలు కుట్టడం ద్వారా వచ్చిన స్వల్ప ఆదాయంపై ఆధార పడి జీవిస్తున్నారు.సత్యనారాయణ గారికి ముగ్గురు కుమార్తెలు. పెద్ద కూతురి వివాహం గతంలో జరిగింది. జూన్ 6న ఏలూరు పవర్ పేట రైల్వే గేట్ వద్ద ఉన్న శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ సత్రంలో జరిగిన రెండవ కుమార్తె సుజన పెళ్లికి ఆర్థిక సహాయం చేయమని స్థానిక నాయకులు అప్పలభక్తుల శివ కేశవరావు (శివశ్రీ) ద్వారా సత్యనారాయణ వెస్సో ట్రస్ట్ ను సంప్రదించారు. వెస్సో ట్రస్టీలు స్పందించి గౌరవ దాతల సహకారంతో వధువు తల్లి లక్ష్మి కి 45,000/-ల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ అనారోగ్యంతో, ఇంటి అద్దె కూడా చెల్లించలేని స్థితిలో, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సత్యనారాయణ కు ఆర్థిక సహాయం చేసి వధువు చి. సుజన ను ఆశీర్వదించిన గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి

**• భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి**

**• అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**

**• తుర్కయంజాల్ మున్సిపల్ సీపీఐ(ఎం) కార్యదర్శి డి.కిషన్**

**• తహాశీల్దార్ సుదర్శన్ రెడ్డికి సీపీఐ(ఎం) వినతి**



ఇబ్రహీంపట్నం, జూన్ ,13, (నగరనిజం) : ప్రభుత్వ భూములను కాపాడాలని, భూ ఆక్రమణధారులపై చర్యలు తీసుకోవాలని తుర్కయాంజాల్ మున్సిపల్ సీపీఐ(ఎం) కార్యదర్శి డి.కిషన్ అన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తుర్కయంజాల్, మన్నెగూడ రెవిన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూములను, చెరువులు, కుంటలు, కాలువలను కాపాడాలని, ప్రభుత్వ భూముల ఆక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా జీవనం కొనసాగిస్తూ అన్ని అర్హతలు కలిగి ఉండి ఇండ్ల స్థలాల కోసం అనేక దఫాలుగా అర్జీలు పెట్టుకున్న అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన భూభారతి సదస్సులో అబ్దుల్లాపూర్మెట్ మండల తహాశీల్దార్ సుదర్శన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యదర్శి డి.కిషన్ మాట్లాడుతూ... అబ్దుల్లాపూర్మెట్ మండలంలోనీ తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ రెవెన్యూ భూములను, చెరువులు కుంటలు కాల్వలను కాపాడడంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. తుర్కయంజాల్ రెవిన్యూ సర్వేనెంబర్ 52, 212, 279, 323, 399, 631, 637 తదితర ప్రభుత్వ రెవెన్యూ భూముల్లో రాజకీయ పలుకుబడి కలిగిన కొంతమంది నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో కుమ్మక్కై తప్పుడు కాగితాలను సృష్టించి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసి యదేచ్ఛగా వ్యాపారం చేసుకుంటున్నారన్నారు. మన్నెగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 7, 8 , 9 ,10 లలో 3.5 ఎకరాల గంగరాయన్ చెరువు శిఖం భూముల్లో ఎన్ఓసి తెచ్చుకున్నామని చెబుతూ కొంతమంది రియల్ వ్యాపారస్తులు చెరువును వెంచర్ చేసి ప్లాట్లు చేస్తున్నారని అన్నారు. దీనికిపైనే ఉన్న ఎర్రగుంట చెరువు కూడా రియల్ వ్యాపారుల కబంధహస్తాల్లో జిక్కి పూర్తిగా కనుమరుగవుతుందని అన్నారు.ఎంఎం కుంట పరిధిలో హార్డ్వేర్ పార్క్ కోసం తీసుకున్న ప్రభుత్వ సీలింగ్ గైరాన్ పోరంబోకు భూములను శాటిలైట్ ద్వారా కొలిచి హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ గ్రామాల్లో అనేక సంవత్సరాలుగా ఇక్కడే ఉంటూ అన్ని అర్హతలు కలిగి ఉండి ఇంటి స్థలాల కోసం అనేక దఫాలుగా ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ మీ సేవా కేంద్రాల్లో అర్జీలు పెట్టుకున్న అర్హులైన నిరుపేదలందరికీ 60 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలందరినీ సమీకరించి ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ సీపీఎం కమిటీ సభ్యులు సత్యనారాయణ, జె ఆశీర్వాదం, నాయకులు పి.శ్రీనివాసులు, కృష్ణ, శంకరయ్య, ఎన్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మేదిన్ పూర్ గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి



కుకునూరుపల్లి మండలం, జూన్,13,(నగరనిజం): మేదిన్ పూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఉమ్మడి కొండపాక మండల ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి .ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఏదైనా సమస్యలు ఉంటే ఈ రెవెన్యూ సదస్సు ద్వారా ప్రతి ఒక్కరు దీనిని వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తారని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, మరియు ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ ప్రణవి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ బడులు వద్దు- ప్రభుత్వ బడులు ముద్దు

**• స్పీచ్ తో అదర గొట్టిన విద్యార్థి**



హైదరాబాద్ (తిరుమలగిరి) జూన్ 13 (నగరనిజం న్యూస్): బొల్లారం, త్రిశూల్ పార్క్, గవర్నమెంట్ హై స్కూల్ లో విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమావేశం ను ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కూల్ హెడ్మాస్టర్ విక్రమాదిత్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మరియు సి. సి. ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి, సి.సి. ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు , రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏవి రావు, సామాజికవేత్త కొత్త కృష్ణవేణి, రిటైర్డ్ హిందీ పండిట్ కళావతి ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓ విద్యార్థి లేచి ప్రసంగిస్తూ.... ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలుపుతూ, మా పాఠశాలలో అన్ని ఉచితలే, ప్రత్యేకంగా విద్య అనేది ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ.. అంతేకాకుండా సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, డిజిటల్ తరగతి గదులు, ఇంకా ఎన్నో ప్రత్యేకతలతో, బిఈడి క్వాలిఫై కలిగిన మరియు ప్రభుత్వం నియమించిన టీచర్ల చేత బోధన జరుగుతుంది. ప్రైవేట్ పాఠశాలలో ఉన్న టీచర్ల కంటే నాణ్యమైన విద్యను బోధించే టీచర్లు మా పాఠశాలలో మాకు బోధిస్తున్నారు. కాబట్టి ఇక్కడికి విచ్చేసిన అందరి తల్లిదండ్రులకు ఇచ్చే సలహా ఏమనగా మీరు టైం వేస్ట్ చేసుకోకుండా మా పాఠశాలలో మీ పిల్లలను చేర్పించి ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. మరియు విద్యార్థులు కూడా ఈ మంచి అవకాశాన్ని దుర్వినియోగం చేసుకోకుండా టీచర్లు బోధించే విద్యను మరియు మా పాఠశాల సౌకర్యాలను వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాను. కావున మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థుల సంఖ్యా బలాన్ని పెంచాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మా స్కూల్ హెడ్మాస్టర్ సార్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ ముగిస్తున్నాను అని, చాలా అద్భుతంగా ప్రభుత్వ పాఠశాల యొక్క పురోగతిని ప్రభుత్వం కల్పించే మంచి సౌకర్యాలను మంచి విద్యను నాణ్యమైన టీచర్లను గౌరవిస్తూ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకుని, ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యాబలాన్ని పెంచాలని, ఆ విద్యార్థి మాట్లాడిన మాట తీరును అక్కడికి వచ్చిన వారందరినీ అబ్బురపరిచేలా చేసింది. ఆ విద్యార్థి పేరే కె.వి సత్యనారాయణ, తొమ్మిదవ తరగతి. తదనంతరం ప్రభుత్వం నిర్వహించే ఎన్ ఎంఎంఎస్ పరీక్షలలో ఉత్తీర్ణులైన ప్రభుత్వం కల్పించే స్కాలర్షిప్ కు ఎంపికైన 9వ తరగతి శారద, 10వ తరగతి ఆమన్ వీరిని స్కూల్ హెడ్మాస్టర్ మరియు టీచర్లు అభినందించారు. రెడ్ క్రాస్, హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పిల్లలకు నోట్ బుక్ లు, స్టేషనరీ మామిడి భీమ్ రెడ్డి, ఏవి రావు, కళావతి, హెడ్మాస్టర్ ప్రభాకర్, రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. భీమ్ రెడ్డి గారు మాట్లాడుతూ మొదట ప్రభుత్వ అధికారులు, రాజకీయ ప్రతినిధులు అందరు కూడా తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అప్పుడే అందరూ కూడా ప్రభుత్వ బడులలో చదువుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు పాఠశాల టీచర్లు అందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పులమద్ది గ్రామ పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం

- బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు






వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 13 నగర నిజం: వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం ఫుల్ మద్ది గ్రామంలో శుక్రవారం నాడు బడిబాట కార్యక్రమం లో భాగంగా పులుమద్ది గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు,యువజన సంఘాల మరియు విద్యాభిమానులు, ఎన్జీవో లతో పులుమద్ది పాఠశాలలో గ్రామ సభ మరియు సామూహిక అక్షరాభ్యాసం,పాఠ్యపుస్తకాల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రైవేట్ స్కూల్లో చేర్పించి ఆర్థిక నష్టాలు కొని తెచ్చుకోవద్దు అని స్థానిక ప్రాథమిక పాఠశాల లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పించిందని ప్రభుత్వం కల్పించిన వసతులను తల్లిదండ్రులకు పంప్లీట్ రూపంలో అందించడం జరిగిందన్నారు. బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి వికారాబాద్ మండల విద్యాధికారి బాబు సింగ్ మాట్లాడుతూ గ్రామం లో ఉన్న పిల్లలను స్థానిక పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని గ్రామస్తులు సద్వినియోగం చేసుకొని పిల్లలను బాగా చదివించాలని కోరారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు.గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ వినయ్ కుమార్ పాల్గొని అన్ని రంగాల్లో ఉత్తమమైన గ్రామంగా ఉన్న పులుమద్ది విద్యారంగంలో కూడా ముందుండాలని అందుకు మన గ్రామంలో నీ పిల్లలను స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు నమ్మకంతో మంచి నాణ్యమైన విద్యను అందించాలని పాఠశాల పంప్లేట్ నీ పరిశీలించి అందరికీ అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం వీరకాంతం, గ్రామ మాజీసర్పంచ్ మాధవ రెడ్డి, హై స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎన్జీవోస్ సభ్యులు శ్రీనివాస్ వార్డు సభ్యులు ఏ ఏ పీ సి చైర్మన్ లక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు కవిత ,రేణుక హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం : జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్





నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 13 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా 8వ రోజు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు, 125 ప్రాథమికోన్నత పాఠశాలల్లో నూతనంగా ఒకటో తరగతిలో నమోదైన దాదాపుగా 4000 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని విజయవంతం నిర్వర్తించడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.జిల్లావ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలకు వచ్చిన చిన్నారులతో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నూతన విద్యార్థులకు స్వాగతం పలికి అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా పండగ వాతావరణం జరిగిందని తెలిపారు.ఉపాధ్యాయులు తమ ఒడిలో చిన్నారులను కూర్చోబెట్టి అక్షరాలు దిద్దించే కార్యక్రమాలను విరివిగా నిర్వహించారని తెలిపారు.అంగన్వాడీల నుండి 5000 మంది చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలకు రానున్నరని బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి బడిలో చేర్చే కార్యక్రమం ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు.

# సి.సి.రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలి..

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.




ఖమ్మం: జూన్ 13, ( నగర నిజం బ్యూరో): ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ ఆవరణలో జరుగుతున్న సి.సి.రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు..పనులను నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రతిపదికన పూర్తి చేయాలన్నారు.. మంచిగా లెవెల్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజు, గోడౌన్ మేనేజర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి సంతాపం వ్యక్తం చేసిన పాలేరు మాజీ టిఆర్ఎస్ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి,



గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నివాసాల మీద విమానం కూలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు,వైద్య విద్యార్థులు మరణించడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ, సంతాపాన్ని ప్రకటించిన మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి మరణించిన కుటుంబాలను ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా వారి కుటుంబన్నీ ఆదుకోవాలని,వారి ఆప్తులను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పవిత్రమైన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కొత్తూరు తండాలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించిన మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ పాత్లవత్ సోమ్లా నాయక్



షాద్నగర్ ప్రతినిధి జూన్ 13 నగర నిజం కొత్తూరు మున్సిపల్ కేంద్రంలోని నాలుగో వార్డులో తండాలో ప్రిన్సిపల్ సుమలత ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాలుగో వార్డ్ కౌన్సిలర్ పాత్లావత్ సోమ్లా నాయక్ హాజరై విద్యార్థులతో అక్షరాభ్యాసం మరియు పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ పీ లక్ష్మి, ఉపాధ్యాయులు అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- మంత్రిని కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్



ఇబ్రహీంపట్నం, జూన్ 13 ( నగరనిజం ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ రెడ్డి అన్నారు. మంచాల మండలానికి చెందిన పేరూరి ప్రసన్న కుమార్ టీపీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాల్లాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీ మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలన్నారు. మోసపూరిత ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలన్నారు. అనంతరం పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. పార్టీ తమ సేవలను గుర్తించి పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు. పీసీసీ ఆదేశాల మేరకు నడుచుకుంటానని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం లక్ష్మీపతి గౌడ్ ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

- ఉద్యమానికి సహకరించిన కుల పెద్దలను సన్మానించాలి
- మహేశ్వరం మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి బక్కని రవి మాదిగ



మహేశ్వరం, జూన్ 13, (నగరనిజం) :ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మహేశ్వరం మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి బక్కని రవి మాదిగ పిలుపునిచ్చారు. మహేశ్వరం మండల కేంద్రంలోని వత్తుల రఘుపతి కాంప్లెక్స్ లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బక్కని రవి మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీలతో పాటు జెండా గద్దెల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జులై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న పార్టీలకతీతంగా కుల పెద్దలను ఆహ్వానించి సత్కరించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ మాజీ అధ్యక్షులు జంగయ్య మాదిగ శేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ మండల ఉపాధ్యక్షులు మల్లేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీహరిని సన్మానించిన షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి




షాద్నగర్ ప్రతినిధి జూన్ 13 నగర నిజం తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆకాంక్షించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గంలో చేరి ప్రమాణ స్వీకారం చేసిన విషయం విదితమే. తాజాగా రాష్ట్రంలో నూతన మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరికి క్రీడా, యువజన, మస్త్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖలు కేటాయించడం హర్షించదగ్గ విషయమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. 30 సంవత్సరాలుగా శ్రీహరి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్నందువల్ల సామాన్యమైన వ్యక్తి శ్రీహరికి మంత్రి పదవి రావడం మక్తల్ నియోజకవర్గంతో పాటు యావత్తు రాష్ట్రమంతా ప్రజలు సంతోషంతో ఉన్నారన్నారు. నూతనంగా మంత్రి పదవి చేపట్టినటువంటి వాకిటి శ్రీహరికి రాబోయే రోజుల్లో కేటాయించిన శాఖలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించి మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ముదిరాజుల ముద్దుబిడ్డగా పేరుగాంచిన శ్రీహరికి సామాజిక న్యాయం దక్కిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అందరికీ సమన్యాయం చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో వర్కర్స్ యూనియన్ వనభోజన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు




ఖమ్మం: జూన్ 13, ( నగరం నిజం బ్యూరో):నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని మారెమ్మ తల్లి దేవాలయం నందు ఐ ఎన్ టీ యు సి కమల మెడికల్ ఆటో వర్కర్స్ యూనియన్ వనభోజన కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు పూల బొకే మరియు శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఐ ఎన్ టీ యు సి జిల్లా అధ్యక్షులు కొత్త.సీతారాములు,కార్పొరేటర్ కమర్తపు.మురళి,ఆటో వర్కర్స్ యూనియన్ పార్లమెంటరీ అధ్యక్షులు పాల్వంచ.కృష్ణ గార్లు పాల్గొని డ్రైవర్లకు పలు సూచనలు మరియు సలహాలు పాటించాలని అలాగే ఆటో యూనియన్ వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలు అండగా ఉంటామని వారిని ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమానికి వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.కిషోర్,బానోత్.హరి,ఆటో యూనియన్ నాయకులు,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక
14 శనివారం,జూన్,2025

# కాషాయ సైనిక కుటుంబానికి అండగా ఆచారన్న సేవాదళం

- **భాదిత కుటుంభాన్ని పరామర్శించి 10వేల ఆర్థిక సాయం అందజేసిన జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**





కందుకూరు,జూన్ 13 : మండల బిజెవైఎం మాజీ అధ్యక్షులు బుడ్డోల్ల దేవేందర్ గౌడ్ ఈ నెల 2న గుండెపోటుతో మృతిచెందారు.ఈ విషయం తెలుసుకున్న జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారికాషాయ సైనిక కుటుంబానికి అండగా ఆచారన్న సేవాదళం తరుపున నా వంతు సహాయంగా 10వేల రూపాయలు అందజేశారు.కందుకూరు మండలం బిజెపి అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కటిక పల్లి గ్రామానికి చేరుకుని దేవేందర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగాఆచారి మాట్లాడుతూ,వారి కుటుంబానికి కలెక్టర్ తో మాట్లాడి అంగన్ వాడిలో లేక ఇంకా ఏమైనా అవకాశాలు ఉంటే ఉపాధి కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది, పిల్లల భవిష్యత్ రీత్యా పైచదువులకు పార్టీ తరుపున బాసటగా ఉంటామని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పల్లె కృష్ణ గౌడ్, గుమ్మడి వెల్లి సర్పంచ్ గౌర ప్రభాకర్ బిజెపి సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్, చిలుకల రఘునందన్,నరసింహ, యువమోర్చా నాయకులు నరేందర్ ముదిరాజ్,ఆంజనేయులు,కందికంటి బాలకృష్ణ గౌడ్,సుధాకర్,గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసిన మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ



షాద్నగర్ ప్రతినిధి జూన్ 13 నగర నిజం నందిగామ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లకు శుక్రవారం నందిగామ మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా వస్తాయని, ఎవ్వరు కూడ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాకలి నర్సింహ,ఎస్సిసెల్ మండల అధ్యక్షులు ఉమ్మెంతల అంతయ్య,మాజీ ఉప సర్పంచ్ సి.కృష్ణ,గ్రామ కమిటీ అధ్యక్షులు పిట్టల రాములు,నాయకులు చాకలి బాలరాజ్,తడకల జంగయ్య,జంగారి నోకియ తదితరులు పాల్గొన్నారు..

# నాలుగు కోట్లు దాటిన నృసింహుని హుండీ ఆదాయం

- **115 గ్రాముల మిశ్రమ బంగారం**
- **6 కిలోల 50 గ్రాముల మిశ్రమ వెండి**
- **నగదు రూపేన 4 కోట్ల 47 లక్షల 66 వేల 560 రూపాయలు**
- **పట్టణం లోని ప్రతి సర్కిల్ కు దేవుని నామకరణాలు, విగ్రహాల ఏర్పాటు**
- **కీలక నిర్ణయాలు తీసుకున్న యాదగిరిగుట్ట దేవస్థానం**



యాదగిరిగుట్ట, జూన్ 13 (నగరనిజం): తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం 44 రోజుల హుండీ ఆదాయం 4 కోట్లు దాటింది. శుక్రవారం శ్రీ స్వామి వారి హుండీలు లెక్కించగా రూ 4,47,66,560 నగదు సమకూరింది. నగదు తో పాటు 115 గ్రాముల మిశ్రమ బంగారం, 6 కిలోల 50 గ్రాముల మిశ్రమ వెండి సమకూరిందని దేవస్థానం ఒక ప్రకటన లో తెలిపింది.ప్రతి సర్కిల్ కు నామకరణాలు, విగ్రహాల ఏర్పాటు యాదగిరిగుట్ట పట్టణంలో ని ప్రతి సర్కిల్ ( కూడలి ) కు నామకరణాలు చేస్తూ విగ్రహాలు ఏర్పాటు చేయాలని కూడా కీలక నిర్ణయం దేవస్థానం తీసుకుంది. తద్వారా మార్గాలు ( రూట్ లు) భక్తులకు సులభంగా అర్థం కానున్నాయి.వైకుంఠ ద్వారం సర్కిల్ రోడ్డుకు శ్రీ అభయాంజనేయస్వామి సర్కిల్ గా నామకరణం చేశారు. తదుపరి సర్కిల్ కు శ్రీ గరుడ సర్కిల్ గా, కొండపైకి వెళ్ళు సర్కిల్ కు శ్రీ రామానుజ సర్కిల్ గా, అలాగే మల్లాపురం వెళ్ళు దారిలో గల సర్కిల్ కు శ్రీ యాదఋషి సర్కిల్ గా నామకరణం చేశారు. ఆయా మూర్తుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో దేవాదాయ స్థపతి సలహాలు, సూచనలు తీసుకోవాలని నిర్ణయించారు.

# ఎమ్మెల్సీ కోటాలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి జూన్ 13 నగర నిజం ఎమ్మెల్సీ కోటాలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్ నగర్ లోని తన కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులను అందచేశారు.కొందుర్గ్ మండలంలోని తంగెళ్లపల్లి గ్రామనికి చెందిన బుట్ట చెన్నయ్య, బుట్ట బలరాజ్ కొడుకు బుట్ట రామూగారికి ఎమ్మెల్సీ కోటాలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యక్రమంలో కొందుర్గ్ ,జిల్లెడి చౌదరిగూడ ఉమ్మడి మండలాల నాయకులు కొందుర్గ్ జడ్పీటీసీ తనయుఁడు రామకృష్ణ ,మహదేవ్ పూర్ రవిందర్ రెడ్డి ,మాజి సర్పంచులు బాబు రావు ,వెంకటేశ్ ,జనార్ధన్ గౌడ్,జాకారం శ్రీశైలం, రవి నాయక్ దర్గా రామచెంద్రయ్య ,,రమేశ్ నాయక్ , తంగెళ్లపల్లి డిప్యూటి సర్పంచి నర్సింలు గౌడ్ ,చేగిరెడ్డి ఘన్పూర్ నర్సింలు ,బుర్ర రవిందర్ గౌడ్ ,బెస్త చెంద్రయ్య ,యుత్ నాయకులు పెరుమాల్ రెడ్డి ,ఉప్పరి సత్యం , పాల్గొన్నారు.

# తిగుల్ గ్రామంలో ఘనంగా ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు



జగదేవపూర్ మండలం, జూన్,13,(నగరనిజం): తిగుల్ గ్రామంలో గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి గజ్వేల్ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య ,మాజీ సర్పంచ్ హెచ్ ఎల్లయ్య, మాజీ వార్డ్ మెంబర్ బట్టు ఎల్లారెడ్డి ,అశోక్ ,మల్లేశం, నర్సయ్య, కిష్టయ్య, భూమయ్య, కనకయ్య, చిన్నా లక్ష్మయ్య ,పలువురు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్‌ను అభినందించిన గుంటి ప్రవీణ్



రాజేంద్రనగర్, జూన్ 13(నగరనిజం ప్రతినిధి):ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సానెం శ్రీనివాస్ గౌడ్ ను రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటి ప్రవీణ్ తో పాటు పలువురు నాయకులు అభినందించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సానెం శ్రీనివాస్ గౌడ్ ను పార్టీ అధిష్టానం పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు తో పాటు ఆ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నజీర్ బాయ్, జీపీ పాల్సన్, మన్నే మధు కిరణ్ (జర్నలిస్ట్) తదితర నాయకులు పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సానెం శ్రీనివాస్ గౌడ్ కు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బీసీ సామాజిక వర్గానికి చెందిన సానెం శ్రీనివాస్ గౌడ్ ను రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పార్టీ అధిష్టానంతో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- **వచ్చే ఎన్నికల్లో మహేశ్వరంలో కాషాయం జండా ఎగరడం ఖాయం**
- **రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్,**





మహేశ్వరం, జూన్ 13, (నగరనిజం) :,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ పేర్కొన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని నాగారంలో భారతీయ జనతా పార్టీ కార్యాశాల సమావేశాన్ని మహేశ్వరం మండలం బిజెపి అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసు పల్లి ప్రతాప్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 9 మంది సర్పంచులు 5 ఎంపీటీసీ స్థానాలు 14 గ్రామాలలో బిజెపి సత్తా చాటిందని ఆయన గుర్తు చేశారు. పర్యావరణాన్ని కాపాడడానికి చెట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొంటూ చెట్లను నాటారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వ పథకాల అమలుపై ప్రశ్నించాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పహల్ గమ్ దాడి ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఆపరేషన్ సిందూర్ లాంటి కఠిన నిర్ణయాల పట్ల శత్రుదేశం పట్ల నిర్వహించిన తీరుపై వారు చర్చించారు. అనంతరం గుజరాత్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బొక్క నర్సింహారెడ్డి పాపయ్య గౌడ్ జంగయ్య యాదవ్ సుదర్శన్ రెడ్డి అనంతయ్య గౌడ్ యాదయ్య గౌడ్ గుండె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంటురోగాల బారిన పడకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- **మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి**



చౌటుప్పల్ జూన్ 13 (నగర నిజం) : వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 13,వ వార్డు పద్మశాలి కాలనీలో మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి, వైద్య సిబ్బంది మెడికల్ ఆఫీసర్ కాటం రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ మధుమోహన్, ఆశ వర్కర్లు మున్సిపల్ అధికారులతో కలిసి కాలనీ తిరుగుతూ కాలనీ వాసులు తమ ఇండ్ల లోని చెత్తను తడి చెత్త పొడి చెత్త గా వేరు చేసి స్వచ్ఛ ఆటో కు మాత్రమే ఇవ్వాలనీ, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, డెంగ్యూ మలేరియా , అంటు రోగల బారిన పడకుండా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయుచు మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుందాం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. కాలనీలో అపరిశుభ్రంగా ఉన్నటువంటి నివాసాలను గుర్తించి ఆ ఓనర్స్ తో మాట్లాడి శుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేస్తూ, పరిశుభ్రంగా లేనియెడల చట్టరీత్య తగిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. కాలనీలోని డ్రైనేజీలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫినాయిల్ చల్లడం, నీరు నిల్వగా ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయడం జరిగినది.అదేవిధంగా పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కార్మికులకు తగు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,ఈ ఈ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకమ్మగూడ, కన్హా శాంతివనం గ్రామంలో "భూ భారతి రెవెన్యూ సదస్సు






షాద్నగర్ ప్రతినిధి జూన్ 13 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ, కన్హా శాంతివనం గ్రామంలో శుక్రవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలు ఉన్నా రైతులు విరసత్,మీసింగ్ సర్వే నంబర్,సదా బైనమ్మ,ఓల్డ్ రిజిస్టార్ పెడింగ్ సమస్య లు పరిస్కారం చేయుటకు రెవిన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్, కన్హా శాంతివనం తాజా మాజీ సర్పంచ్ సరిత, అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ లక్ష్మయ్య, నందిగామ ఆర్ఐ వాల్యాస్ శ్రీనివాస్ గౌడ్, కన్హా శాంతివనం గ్రామపంచాయతీ కార్యదర్శి చక్రధర్ గౌడ్, అధికారులు రమేష్, సతీష్, మల్లేష్, నరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల సాములయ్య, మాజీ వార్డ్ నెంబర్ కుమ్మరి దేవప్ప, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా పౌరసరఫరాల అధికారిగా నిత్యానంద





మెదక్ బ్యూరో / నగర నిజం: జిల్లా పౌరసరఫరాల అధికారిగా నిత్యానంద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. ఇప్పటి వరకు మెదక్ జిల్లా సివిల్ సప్లయి అధికారిగా పని చేసిన సురేష్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ కాగా... ఆయన స్థానంలో జగిత్యాల జిల్లా నుంచి నిత్యానంద మెదక్కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిత్యానంద మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు సలహాలు, సూచనలు పాటిస్తూ పౌరసరఫరాల శాఖ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట సివిల్ సప్లయి డీఎమ్ జగదీశ్ తదితరులు ఉన్నారు.

నగరనిజం

14 శనివారం,జూన్,2025

# పెంజర్ల గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామస్తులు బుక్స్ ,యూనిఫామ్ పంపిణీ



షాద్నగర్ ప్రతినిధి జూన్ 13 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో నిర్వహించి పాఠ్యపుస్తకాల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య, మరియు సత్తయ్య, విద్యా కమిటీ చైర్మన్ మంగమ్మ, మాజీ విద్యా కమిటీ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మరియు ఎల్లయ్య, సత్తయ్య, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విమానం ప్రమాదానికి గురి కావడం చాలా బాధాకరం



- నందిగామ మండల బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వెంకిరాల నరసింహ గౌడ్

షాద్ నగర్ ప్రతినిధి జూన్ 13 నగర నిజం గుజరాత్ అహ్మదాబాద్ లో జరిగిన గోర విమాన ప్రమాదం దిగ్భ్రాంతి కి గురి చేసిందని ప్రమాదం లో మరణించిన మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు భగవంతుడు శక్తి ప్రసాదించాలని కోరుతున్నాను. ప్రమాదం లో 169 మంది భారతీయులు, 53 మంది ఇంగ్లాండ్ పౌరులు, 7 మంది పోర్చుగల్ పౌరులు, 1 కెనడియన్ పౌరుడు, 12 మంది విమాన సిబ్బంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన ఘటన పై కేద్రం తక్షణమే చర్యలు తీసుకొని బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలనీ నందిగామ మండల ప్రధాన కార్యదర్శి వెంకిరాల నరసింహ గౌడ్ తెలిపారు.

# అంగవైకల్యం కలిగిన వారిని గుర్తించి శస్త్ర చికిత్స చేయించాలి

- ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికారాబాద్, పూడూరు మండలాలకు చెందిన వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు
- అంగవైకల్యులకు శస్త్ర చికిత్స అందించడంలో ప్రత్యేక చొరవ చూపించాలి
- శాస్త్ర చికిత్స చేయించడం అదృష్టంగా భావించాలి
- అంగవైకల్యులకు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు
- ఆకర్ ఆశా చారిటేబుల్ ట్రస్ట్ ను అభినందించిన కలెక్టర్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 13 నగరనిజం : వికారాబాద్ జిల్లాలో వైకల్యం కలిగిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించినట్లయితే గౌరవప్రదమైన జీవితాన్ని ఇచ్చిన వారమవుతామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనంలో ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికారాబాద్, పూడూర్ మండలాలకు చెందిన వైద్య అధికారులు, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు ముందస్తు వైకల్య పరీక్షలు నిర్వహించడంపై అవగాహన గావించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పుట్టుకతోనే కాకుండా ఇతరత్రా కారణాలవల్ల వైకల్యం పొందిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించడానికి ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. వైకల్యం కలిగిన వారిని గుర్తించి ఉచిత శస్త్ర చికిత్సలు చేయించడం మనం అందరము అదృష్టంగా భావించాలని కలెక్టర్ తెలిపారు.శస్త్ర చికిత్సల సందర్భంలో ఉచిత భోజన, రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.చికిత్సలు చేసేందుకు వీలుగా గ్రామాల్లో ప్రత్యేక శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకునే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కలెక్టర్ తెలిపారు.వైకల్యం ఉన్నవారికి శస్త్ర చికిత్సలతో పాటు ప్లాస్టిక్ సర్జరీ లు కూడా ఉచితంగా చేయడానికి ముందుకు వచ్చిన ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్ ను కలెక్టర్ అభినందించారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరవణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రవీణ్, వైద్యాధికారులు శాలిని, నిఖిల్, మహమ్మద్, సౌమ్య, కృప, దేవిక లు పాల్గొన్నారు.

## భూ సమస్యలను రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 13 నగరనిజం : వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 13 నగరనిజం : వికారాబాద్ జిల్లాలో భూ సమస్యలను సాధ్యమైనంత వరకు రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు. అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదురిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగాపరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజినల్ అధికారి వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# సంగపూర్‌లో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించిన రెవెన్యూ అధికారులు



(నగర నిజం )13 జూన్ నగర నిజం ప్రధినిధి శ్రీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ రైతులు భూమియొక్క సమస్యలను దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు సమస్య పరిష్కారం చేస్తామని వారు తెలుపడం జరిగింది ఈయొక్క కార్యక్రమం లో గ్రామ పెద్దలు రైతులు తహసీల్దార్ ఆశాజ్యోతి మరియు తహసీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ దరఖాస్తు చేసుకొని రైతులు ఎవరైనా ఉంటే న దృష్టికి తెస్తే సమస్య ను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది

# నూతన నేర, న్యాయ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి అవగాహన ఉండాలి

**జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 13 నగర నిజం :డిజిపి కార్యాలయం వారి ఆదేశాల మేరకు, ఆన్లైన్/ఆఫ్లైన్ పద్దతిలో రాష్ట్రంలోని పోలీసు శాఖ వారికి తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ వారిచే "భారతీయ న్యాయ సంహితలో కొత్త చేర్పులపై సున్నితత్వం" అనే అంశంపై ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం లో వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారుల కోసం ఆన్లైన్ లో ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, మరియు భారతీయ సాక్ష్య అధినియం చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. ఈ నూతన చట్టాలు దేశంలో నేర న్యాయ వ్యవస్థలో సమూలమైన మార్పులను తీసుకువస్తాయని, కావున వీటిని సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా, ఈ కొత్త చట్టాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం శిక్షించడం మాత్రమే కాదని, బాధితులకు సత్వర న్యాయం అందించడమేనని ఆయన స్పష్టం చేసారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నేర విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం మరియు పారదర్శకతను పెంచడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, పరిగి డిఎస్పి శ్రీనివాస్, సిఐ లు, ఎస్ఐ లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





కూకట్పల్లి జూన్13,(నగర నిజం ప్రతినిధి) : కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం రోజు ఉదయం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కి కమిటీ మెంబర్స్ తో కలిసి బీసీ జాబితా నుంచి తొలగించిన 26ం1 బిసి కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చాలని, వినతిపత్రంన్ని 26ం1 బీసీ కులాల అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో 26ం1 బీసీ కులాల అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చైర్మన్,మెంబర్స్ కి ఈ 26ం1 బిసి కులాలకు జరిగిన అన్యాయాన్ని వివరించి, త్వరగా తిరిగి బీసీ జాబితాలో చేర్చుటకు మీరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం.మెడికల్ విద్యార్థులు చనిపోవడం బాధాకరం

**చాకలి దానిగుట్ట తండా బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాత్లావత్ కిషన్ నాయక్**



షాద్నగర్ ప్రతినిధి జూన్ 13 నగర నిజం అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని చాకలి దానిగుట్ట తండా టిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాత్లావత్ కిషన్ నాయక్, ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్పల్లి జూన్13,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని గత నాలుగు రోజుల నుంచి ప్రతి డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలపై పరిశీలన చేస్తున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం రోజు మూసపేట్ డివిజన్ లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై పరిశీలన కొరకు ముందుగా మైసమ్మ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి,చెరువు వద్ద నాల నిర్మాణం చేసేటప్పుడు రిటర్నింగ్ వాల్ ఎత్తు పెంచి దానిమీద బ్రిడ్జి నిర్మాణం చేయాలని అలాగే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులు, అసోసియేషన్ సభ్యులు హాజరైనారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రం అందించారు.ముఖ్యంగా కబీర్ నగర్ నాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేసి దానిపై స్లాబ్ నిర్మించాలని, అధికారులకు సూచించారు. బాలాజీ స్వర్ణపురి కాలనీలో పక్క కాలనీ వాళ్లు డ్రైనేజ్ ఆపడం వల్ల ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీటి ప్రెజర్ సరిగ్గా రావడంలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి తెలపగ కూకట్పల్లి నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితుల్లో నీటి సమస్య రాకూడదని లక్షల గ్యాలన్లతో ఎక్కడికక్కడ నీటి ట్యాంకులు నిర్మించుకున్నామని అయినా కూడా నీటి ఇబ్బంది తలెత్తడాన్ని సహించేది లేదని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీటి ప్రెజర్ పెంచాలని అధికారులకు తెలిపారు.ముఖ్యంగా వీధిలైట్లు సమస్యను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా ఈ సమస్య అతి త్వరలోనే పరిష్కరిస్తామని నియోజకవర్గమంతా కూడా వీధిలైట్లు సమస్య ఉందని,ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ వస్తున్నామని తెలిపారు.అలాగే ప్రజల అందించిన సమస్యలను అక్కడ అధికారులకు ఇచ్చి వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని తిరిగి మళ్ళీ సమీక్ష సమావేశంలో ఈ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్,అన్ని విభాగాల అధికారులు డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులర్పించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్పల్లి జూన్ 13,(నగర నిజం ప్రతినిధి నగేష్) :గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ క్యాండిల్ ర్యాలీతో నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం దిగ్భ్రాంతికరం మృతులకు కన్నీటి నివాళి

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్.



కూకట్పల్లి జూన్ 13,(నగర నిజం ప్రతినిధి నగేష్) :ప్రమాద సమయంలో విమానంలో 230 మంది ప్రయాణికులు,12 సిబ్బంది ఉన్నారని తెలిసింది. విమానం మెడికో భవనంపై పడటంతో భవనంలో ఉన్న 24 మంది మెడికోలు కూడా చనిపోయారు.మృతుల సంఖ్య మొత్తం 265 కు చేరినట్లుగా తెలిసింది.మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని కూడా ఉన్నారు.విమాన ప్రమాదంలో మరణించిన మృతులకు కన్నీటి నివాళి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ నా ప్రగడ సానుభూతి అని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడారు. అలాగే సహాయక చర్యలు,వీలైనంత వేగంగా,సమర్థవంతంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానని అన్నారు.

# కూకట్పల్లి లులు మాల్‌లో జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు

### ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు,కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్.

### క్రీడల వల్ల శారీకంగా ఆరోగ్యంతో పాటు మానసికంగా ఉల్లాసం లభిస్తుంది.

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యం.



కూకట్పల్లి జూన్ 13,(నగర నిజం ప్రతినిధి నగేష్) :కూకట్ పల్లి నియోజకవర్గం ప్రాంతంలో జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు జరగడం గర్వకారణమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు,కూకట్ పల్లి కాంగ్రెస్ ఇన్ ఛార్జి బండి రమేష్ అన్నారు.స్థానిక లులు మాల్ లో జరుగుతున్న కిక్ బాక్సింగ్ పోటీల ప్రారంభానికి ఆయన వచ్చి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ఆయన కొనియాడారు.అందుకోసం నిధులు కూడా కేటాయిస్తుందని చెప్పారు. క్రీడల వల్ల శారీకంగా ఆరోగ్యంతో పాటు మానసికంగా ఉల్లాసం లభిస్తుందని తెలిపారు. ఈ కిక్ బాక్సింగ్ పోటీలు నిర్వహించేందుకు కృషి చేసిన లులు గ్రూప్ యాజమాన్యాన్ని, యూఐసీ నిర్వాహకులను ఆయన అభినందించారు.అలాగే రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ పోటీల్లో పాల్గొనే బాక్సర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ అబ్దుల్ ఖాదీర్ షేక్, రీజినల్ మేనేజర్ మహమ్మద్ షరీఫ్, లులు మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్ తదిరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషనర్ చైర్మన్ జి.నిరంజన్‌కి వినతి పత్రం అందజేసిన కూకట్పల్లి జనసేన నాయకులు ప్రేమ్ కుమార్




కూకట్పల్లి జూన్13,(నగర నిజం ప్రతినిధి నగేష్) : శుక్రవారం రోజు ఖైరతాబాద్ లో గల బిసి కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ ని కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాల వారిని తిరిగి బీసీ జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషనర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరుకుంటూ కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ 14.08.2014 జి.ఓ యమ్ ఎస్ నెంబర్ 3 ద్వారా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 కులాలను బీసీ జాబితాలో నుండి తొలగించడం జరిగినది. ఈ 26 కులాల వారు ఆర్థికంగా వెనుకబడినవారు.విరిలో ఆటో రిక్షా కార్మికులుగ,హమాలిలుగ,నిర్మాణ రంగ కార్మికులుగ,వీధి వ్యాపారులుగ వివిధ వృత్తులతో జీవనం సాగిస్తున్నారని,బీసీ జాబితా నుండి తొలగించడం వల్ల వీరికి ఆర్థిక ఉపాధి,ఉద్యోగాలు,పిల్లలకు విద్యా అవకాశాలు కోల్పోయి గత 11వ సంవత్సరాలుగా వీరికి అన్యాయం జరిగిందని , ప్రస్తుతం 26 కులాలు వారు నిస్సహాయులై దయనీయ స్థితిలో ఉన్నారని,కావున వీరిని తిరిగి బిసి కులాల జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు తొలగించిన 26 కులాలకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ తరపున కోరుచున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్యన్.నాగేంద్ర,కలిగినీడి ప్రసాద్,అడబాల షణ్ముఖ,పోలిబోయిన శ్రీనివాస్,మాధవ్ పులగం సుబ్బు,పుష్పలత,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ప్రతినిధి జూన్ 13:భవిష్యత్ తరాల కోసం అందరూ మొక్కలు నాటాల్సిన అవసరముందని వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూర్ మున్సిపల్ పరిధిలో ని గొల్ల చెరువు (మినీ ట్యాంక్ బండ్) కట్టపై మెప్మా ఆధ్వర్యంలో చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మెప్మా మహిళలు, మున్సిపల్అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మొక్కలు నాటారు. మినీ ట్యాంక్ బండ్ కి కావాల్సిన సదుపాయల కల్పనకు , వాకింగ్, తదితర వాటి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల , మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, మెప్మా రాజేంద్ర ప్రసాద్, కో ఆర్డినేటర్ విశాలా, మున్సిపల్ సిబ్బంది, అమృత మిత్రలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# యాలాల మండల లబ్ధిదారులకు 600పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువపత్రాల పంపిణీ

### సమావేశంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పష్టీకరణ





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 13:: పేదవారిఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలో.. యాలాల మండల పరిధిలోని 600 పైగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ధ్రువ పత్రాలనుఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. మరోవైపు ప్రతి పక్షాలు లేని పోనీ ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన కబుర్లు చెపితే ప్రజలు నమ్మరన్నారు. ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఎంపీడీఓ పుష్పలత, హౌసింగ్ అధికారులు, పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భీమయ్య, బి బ్లాక్ నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్, యాలాల మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, నాయకులు బస్వరాజ్, నాయకులు హన్మంతు, సత్యం, చంద్ర శేఖర్ కలల్, అక్బర్ బాబా, టైలర్ నాగేష్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, యాలాల మండల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయంలి

### బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ప్రతినిధి జూన్ 13:ప్రభుత్వ పాఠశాలలో విద్యార్దులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ద్యేయమని వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాత తాండూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల (ఉర్దూ మీడియం) , మొమిన్ గల్లి లోని నెంబర్ 2 పాఠశాలలో బడిబాట కార్యక్రమం, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి విద్యార్దులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్దులతో సామూహికఅక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రయివేట్ స్కూల్ కి దీటుగా ప్రభుత్వ పాఠశాలలుకొనసాగుతున్నాయని,విద్యార్థులు టాప్ రావడం హర్షనీయమనిఈ సందర్భంగా అధ్యాపకులను అభినందించారు. అలాగే నెంబర్ 2 పాఠశాలలో మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హబీబ్ లాల, మాజీ కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు,ఎంఈఓ వెంకటయ్య గౌడ్, హెచ్ఎం శోభారాణి, హెచ్ఎం ఇందుప్రియ, ఉపాధ్యాయబృందం సంతోషి కుమారి, రాధా, అయేషా, అయేషా జాబీన్, బుష్రా తస్నీమ్, జీవన జ్యోతి, రుక్సానా బేగం, తనీయత్ బేగం, తహీరా బేగం,ఆశా,అమీనా బేగం , అంగన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం : జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 13 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా 8వ రోజు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు, 125 ప్రాథమికోన్నత పాఠశాలల్లో నూతనంగా ఒకటో తరగతిలో నమోదైన దాదాపుగా 4000 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని విజయవంతం నిర్వర్తించడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలకు వచ్చిన చిన్నారులతో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నూతన విద్యార్థులకు స్వాగతం పలికి అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా పండగ వాతావరణం జరిగిందని తెలిపారు.ఉపాధ్యాయులు తమ ఒడిలో చిన్నారులను కూర్చోబెట్టి అక్షరాలు దిద్దించే కార్యక్రమాలను విరివిగా నిర్వహించారని తెలిపారు.

అంగన్వాడీల నుండి 5000 మంది చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలకు రానున్నరని బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి బడిలో చేర్చే కార్యక్రమం ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు.

# పాత తాండూర్ నెంబర్ 2 హై స్కూల్ ఉర్దూ మీడియంలో మౌలిక వసతులు కల్పించాలి

### ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వినపత్రం అందించిన స్కూల్ జిహెచ్ఎం ఇందుప్రియ



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 13:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని పాత తాండూరులో గల నంబర్ 2 హై స్కూల్ ఉర్దూ మీడియం లో మౌలిక వసతులు కల్పించాలని స్కూల్ జిహెచ్ఎం ఇందుప్రియ, ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలో బాలికల టాయిలెట్స్ ఫస్ట్ ఫ్లోర్లో ఉన్నందున అక్కడ రేలింగ్ (పిట్టగోడ) లేకపోవడంతో విద్యార్థులకు చాలా ప్రమాదకరంగా ఉందన్నారు. అలాగే ఇటికీలకు పైన సజ్జలు లేకపోవడంతో వర్షపు నీరు కిటికీలో నుంచి తరగతి గదిలోకి రావడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే కు విన్నవించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హబీబ్లాలా, కౌన్సిలర్ నీరజ, రావుఫ్, అన్వర్ ఖాన్, రియాజ్, ఉపాధ్యాయ బృందం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించండి

### సీఐటీయూ మండల కార్యదర్శివర్గ సభ్యులు పి.బ్రహ్మయ్య

### యాచారం తహశీల్దార్ అయ్యప్పకు సీపీఐ(ఎం) వినతి



ఇబ్రహీంపట్నం, జూన్ 13 ( నగరనిజం ) : యాచారంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శివర్గ సభ్యులు పి.బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో నిర్వహించిన భూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ అయ్యప్పకు, ఆర్ఐ లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండలం కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య మాట్లాడుతూ... యాచారం రెవెన్యూ పరిధిలో నెలకొన్న భూదాన్, గైరాన్, పోరంబోకు అసైన్మెంట్ భూముల భూ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కబ్జాలో వున్న అసైన్మెంట్ భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని, పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. నిషేధిత జాబితాలో వున్న రైతుల భూములకు విముక్తి కల్పించాలన్నారు. విరాసత్, కొనుగోలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించి, రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతులు రెవెన్యూ సదస్సులో పెట్టుకున్న దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో యాచారం సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి తెలుగమల్ల యాదగిరి, రైతులు దేవరకొండ జంగయ్య, బెల్లి అబ్బయ్య, మస్కు వెంకటయ్య, బెల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించండి



ఇబ్రహీంపట్నం, జూన్ 13 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం, జూన్ 13 ( నగరనిజం ) : ఐదేళ్ల లోపు చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అంగన్వాడి సుపర్ వైజర్ కల్యాణి సూచించారు. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్ నగర కాలనీలో శుక్రవారం అమ్మమాట.. అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలన్నారు. చిన్నపిల్లలకు ఆటా,పాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు చక్కటి క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు ఎంతో ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. పిల్లలకు ఎగ్ బిర్యానితో పాటు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఆట వస్తువులతో కూడిన బోధన ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే పౌష్టికాహారం, ఆటపాటలతో విద్య, గర్భిణులకు అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ మేతరి స్వప్న, చిన్నారులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# ' చదువుతోనే ఉజ్వల భవిష్యత్ '

### మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా, జూన్ 13 ( నగరనిజం ) : ఉన్నత చదువుతోనే ప్రతీ ఒక్కరికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. పాఠశాలల పునఃప్రారంభం కావడంతో కేశంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్య, నోట్ పుస్తకాల పంపిణీతో పాటుగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పాఠ్య, నోటు పుస్తకాలు అందించారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె అకాంక్షించారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనియమన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తాండ్ర విశాలను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ఇన్చార్జి ఎంపీడీఓ కిష్టయ్య, కేశంపేట క్లస్టర్ హెచ్ఎం విద్యావతి, ఐసీడీఎస్ కేశంపేట సెక్టార్ సూపర్వైజర్ దివ్యసింగ్, మాజీ సర్పంచ్లు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేగూర్ గ్రామంలో చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించండి



షాద్నగర్ ప్రతినిధి జూన్ 13 నగర నిజం ఐదేళ్ల లోపు చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అంగన్వాడి టీచర్ శివ నీల, మంజుల, స్వర్ణలత, సూచించారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో శుక్రవారం అమ్మమాట.. అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలన్నారు. చిన్నపిల్లలకు ఆటా,పాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు చక్కటి క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు ఎంతో ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. పిల్లలకు ఎగ్ బిర్యానితో పాటు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఆట వస్తువులతో కూడిన బోధన ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే పౌష్టికాహారం, ఆటపాటలతో విద్య, గర్భిణులకు అందించే సేవలపై అవగాహన కల్పించారు.



# ' సాక్షి ' కార్యాలయాలపై దాడులు అమానుషం

### సాక్షి కార్యాలయాలపై దాడులను అరికట్టాలి

### కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ కక్ష సాధింపు చర్యే

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఇంచార్జీ జగదీష్

### తుర్కయంజాల్ కూడలిలో నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

### ప్రజాస్వామ్యంలో మీడియాపై దాడులు మంచిది కాదన్న జర్నలిస్టులు

### జర్నలిస్టులకు మద్దతు తెలిపిన సీపీఐ(ఎం), బీజేపీ నాయకులు



ఇబ్రహీంపట్నం, జూన్ 13 ( నగరనిజం ) : ' సాక్షి ' కార్యాలయాలపై దాడులు సరికావని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఇంచార్జీ బొల్లె జగదీష్ అన్నారు. ప్రజా స్వామ్యానికి నాలుగో స్థంభంగా భావించే పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారు. నిజాలు రాసే కలాలను, వాస్తవాలను చెప్పే గళాలను నిరంకుశంగా అణగదొక్కుతున్నారు. సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్టు, ఆంధ్రప్రదేశ్ 'సాక్షి ' కార్యాలయాలపై దుండగుల దాడిని ఖండిస్తూ శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయాంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. నిరసనకు సీపీఐ(ఎం) నాయకులు కిషన్, బీజేపీ నాయకులు రమేష్, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఇంచార్జీ జగదీష్ మాట్లాడుతూ... ' సాక్షి ' టీవీ డిబెట్ లో ఒక అంశానికి సంబంధించి జరిగిన విషయమై సంబంధితులు క్షమాపణలు చెప్పిన ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం సరికాదని హెచ్చరించారు. ఏపీ ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ మీడియా స్వేచ్ఛను కాలరాస్తూ అణచివేయాలని చూడడం దారుణమన్నారు. మీడియా కార్యాలయాలపై దాడులకు పాల్పడటం సరికాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యాన్ని హరించేలా కూటమి ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టుపై అక్రమ కేసులు బనాహించడం సరైంది కాదన్నారు. సాక్షి పై కుట్రపూరిత, అక్రమ దాడులను ఖండించాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని అన్నారు. ప్రభుత్వాలు తమ తీరును మార్చుకోవాలని, ఇదే తరహాలో అక్రమ కేసులు, దాడులు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జోగు శ్రీనివాస్ మాట్లాడుతూ... ' సాక్షి ' కార్యాలయాలపై దాడులు చేయడం, పత్రిక ప్రతులను దహనం చేయడం వంటి చర్యలకు పాల్పడటం దిగ్భ్రాంతి కలిగిస్తోందన్నారు. సాక్షి కార్యాలయాలపై దాడులకు పూనుకోవడం సరికాదన్నారు. పత్రికా కార్యాలయాలపై దాడులు చేసే సంస్కృతి పత్రికా స్వేచ్ఛకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అభిప్రాయపడ్డారు. డిబెట్ లో పాల్గొన్న వ్యక్తి చేసిన వ్యాఖ్యలను కొమ్మినేని ఖండించారని, బహిరంగ క్షమాపణ చెప్పిన అరెస్టు చేయడం కక్ష సాధింపు చర్యేనన్నారు. ఇలాంటి దాడులపై జర్నలిస్టు సంఘాల నాయకులందరూ స్పందించాలని పిలుపునిచ్చారు. అరెస్టు చేసిన కొమ్మినేని శ్రీనివాసరావును వెంటనే విడుదల చేయాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టులు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు అంబేద్కర్ యొక్క విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సిలివేరు యాదగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పల్లాటి జగన్, ఉపాధ్యక్షులు పంది శ్రీను, శివకుమార్, కుమార్, సహాయ కార్యదర్శి లింగం, కోశాధికారి రవీందర్, ప్రచార కార్యదర్శి కందుకూరి నాగేష్, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.



# పరమేశ్వర కాలనీ నూతన రోడ్డు నిర్మాణం కోసం 51 లక్షల మంజూరు.

### అభివృద్ధికి నిధుల మంజూరు పట్ల హర్షం.. సుంకరి వెంకన్న గౌడ్



**హయత్ నగర్ , జూన్ 13 ( నగరనిజం ) పరమేశ్వర కాలనీ ప్రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుంకరి వెంకన్న గౌడ్, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగొని రవీందర్ తో కలిసి గురువారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ ను వారి నివాసంలో అసోసియేషన్ తరపున కలిశారు. పరమేశ్వర కాలనీలో ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రోడ్డు సమస్యను వివరించి నిధులు మంజూరు చేయవల్సింది గా కోరారు. వారి కోరిక మేరకు స్పందించిన మధుయాష్కి గౌడ్ తక్షణమే జోనల్ కమిషనర్ తో మాట్లాడి రోడ్డు అభివృద్ధి పనుల నిమిత్తమై 51 లక్షలు నిధులు మంజూరు చేయుటకు చొరవ తీసుకున్న మధు యాష్కి గౌడ్ పట్ల కాలనీవాసులు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.**



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# డ్రగ్స్ వాడకం ఆరోగ్యానికి ఎంతో హానికరం : డాక్టర్ నవీన్ కుమార్ దగుడు






**రేణి క్లినిక్స్ సైకియాట్రీ అండ్ అడిక్షన్ న్యూరో సైన్సెస్ క్లినిక్ ఎంబిబిఎస్, ఎండి సైకియాట్రీ ఏఐఐఎంఎస్ న్యూ ఢిల్లీ డిఎం అడిక్షన్ సైకియాట్రీ డాక్టర్ నవీన్ కుమార్ దగుడు**

రాక్ టౌన్ కాలనీ ,జూన్,13,(నగరనిజం) : డ్రగ్స్ వాడకం ఆరోగ్యానికి ఎంతో హానికరమని దాని జోలికి యువత వెళ్లకపోవడం మంచిదని అలాగే గంజాయి మత్తు పదార్థాలు తమ జీవితంపై ఎంతో దుష్ప్రభావాన్ని చూపుతాయని ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధి రాక్ టౌన్ కాలనీ లోని రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో గల రేణి క్లినిక్స్ సైకియాట్రి అండ్ అడిక్షన్ న్యూరో సైన్సెస్ క్లినిక్ ఎంబిబిఎస్, ఎండి సైకియాట్రి ఏఐఐఎంఎస్ న్యూ ఢిల్లీ డిఎం అడిక్షన్ సైకియాట్రి డాక్టర్ నవీన్ కుమార్ దగుడు తెలిపారు. అసలు మత్తు పదారులకు ఎందుకు అలవాటు పడతారని దానిని ఎలా నివారించాలని దాని అవగాహన తప్పకుండా కల్పించాలని ఆయన కోరారు. గవర్నమెంట్ కూడా దీనిపై అవగాహన చర్యలు చేపట్టాయని అన్నారు. అయితే మా వద్ద ఈ డ్రగ్స్ అలవాటుపరులకు మత్తు పదార్థాల బానిసలకు మంచి చికిత్స అందుబాటులో ఉందని అన్నారు.

మరిన్ని వివరాల కొరకు 6301981458 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# రానున్న వర్షాకాలంలో వైరల్ ఫీవర్లనుండి తగు జాగ్రత్తలు తీసుకోండి ఆర్ఎంపీ డాక్టర్ కే. నరసింహ యాదవ్



హయత్‌నగర్,13,(నగరనిజం):రానున్న వర్షాకాలంలో విపరీతమైన వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయని దానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కుంట్లూర్ నుండి హయత్ నగర్ వెళ్లే దారిలో చింత చెట్ల సమీపంలో గల మదర్ తెరిసా క్లినిక్ డయగ్నోస్టిక్స్ అండ్ స్పెషాలిటీ లాబ్ ఆర్.ఎం.పి డాక్టర్ కె. నరసింహ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పడే వర్షాలకు కారణంగా కాలువలు గుంటలు చెరువులు నిండిపోతాయని నిల్వ ఉండుతాయని దానివల్ల దోమలు క్రిమి కీటకాలు స్థావరం పొందుతాయని దానివల్ల ఈ వైరల్ ఫీవర్లు విజృంభిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు తమ తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అయితే ఈ నివారణకు గోరువెచ్చని నీళ్లు తాగడం జంక్ ఫుడ్ కాకుండా మంచి విటమిన్లు ఉన్న ఫుడ్డు, ఫైబర్ ప్రోటీన్స్ ఫుడ్ తీసుకోవాలని సూచించారు. అయితే మావద్ద వైరల్ ఫీవర్లకు మంచి చికిత్స ఉందని అన్నారు. అలాగే మా వద్ద ల్యాబ్ ఉందని అన్నారు.

# నూతన మంత్రులను మర్యాదపూర్వకంగా కలుసుకొని....శుభాకాంక్షలు తెలిపిన దివ్యాంగుల సంఘం నాయకులు

**దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించిన మంత్రి వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఎండోమెంట్ డైరెక్టర్ పూల నాగరాజును సన్మానించి అభినందించిన మంత్రులు**







హైదరాబాద్, జూన్ 13,(నగరనిజం) :నూతనంగా మంత్రులగా ప్రమాణస్వీకారం చేసిన మంత్రులను దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని మినిస్టర్స్ కోటర్స్‌లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, అలాగే అడ్లూరి లక్ష్మణ్‌లను వారు ప్రత్యేకంగా కలిశారు.ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వంలో ముదిరాజ్ వర్గానికి ప్రాతినిధ్యం కలగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో దివ్యాంగుల పాత్రపై వారు చర్చించారు. భవిష్యత్తులో దివ్యాంగుల సంక్షేమానికి మరింత నిధులు కేటాయించి, అవసరమైన అవకాశాలను కల్పించాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘానికి చెందిన ప్రముఖ నాయకులు బిజ్వరీ నాగేష్ గౌడ్, వంశరాజ్ రామచంద్ర, ఎండోమెంట్ డైరెక్టర్ పూల నాగరాజు ముదిరాజ్, ఆంజనేయులు, రమేష్, సాలయ్య ముదిరాజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. దివ్యాంగుల సంఘం ప్రతినిధులు మంత్రులతో చాలాసేపు ముచ్చటించారు. మంత్రులు సైతం సానుకూలంగా వారి సమస్యలు విని పరిష్కారానికి కృషి చేస్తామని, అవసరమైన సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వారికి హామీ ఇచ్చారు.

**పూలను ప్రత్యేకంగా సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి....**

దివ్యాంగుల సంఘం ప్రతినిధి, ఓయూ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు పూల నాగరాజును ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ధ్యానాంజనేయ దేవాలయ డైరెక్టర్ గా నియమించిన విషయం తెలుసుకున్న మంత్రి వాకిటి శ్రీహరి పూల నాగరాజును ప్రత్యేకంగా శాలువతో సన్మానించి అభినందించారు. దివ్యాంగులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.

# జెయన్‌యన్‌యుఆర్‌యం కాలనీలో అవగాహన సదస్సు








అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 13, (నగర నిజం) : ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్‌లోని జెఎన్ఎన్‌యుఆర్‌యం కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు. హయత్‌నగర్ కోర్టు బార్ అసోసియేషన్ మరియు సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.సదస్సుకు గౌరవ అతిథులుగా హయత్‌నగర్ కోర్టు గౌరవ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీవాణి, అడిషనల్ డీసీపీ కోటేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిల్లలు పనికి వెళ్ళే కార్మికులుగా కాకుండా భవిష్యత్తులో దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ మరియు హయత్‌నగర్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్, సురక్ష సేవా సంఘం అధ్యక్షుడు కిక్కర గోపికృష్ణ, హయత్‌నగర్ కోర్టు అధ్యక్షుడు మోడెమ్ ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి బండి నరేష్ పాల్గొన్నారు.అంతేకాక, కోర్టు మాజీ ప్రధాన కార్యదర్శి నందుటి సంతోష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు మేకల సతీష్, సహాయ కార్యదర్శి బోడిగే అంజయ్య గౌడ్, గ్రంథాలయ కార్యదర్శి ఈసారపు సైదులు గౌడ్, ఆటల, సాంస్కృతిక కార్యదర్శి సింగపంగు రాజేష్, కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి మేఘన, శృతి, జయసుధ దేవి, పద్మ, సతీష్ తదితర న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కాలనీ ప్రజలు, పెద్ద సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు.బాల కార్మికత్వం నివారణలో సమగ్ర అవగాహన కల్పించేలా ఈ సదస్సు నిర్వహించ బడిందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండలం జెఎన్ఎన్‌యుఆర్‌యం కాలనీలో బాల కార్మిక నివారణపై అవగాహన సదస్సు






అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 13 (నగర నిజం):ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండలం జెఎన్ఎన్‌యుఆర్‌యంకాలనీలో బాల కార్మికత నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సురక్ష సేవా సంఘం తెలంగాణ, హయత్ నగర్ బార్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించగా, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యం అందించింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి పి. శ్రీవాణి మాట్లాడుతూ, “పిల్లలు బడిలోనే ఉండాలి, పనిలో కాదు” అన్నారు. బాల కార్మికులను నియమించడాన్ని చట్టం కఠినంగా నిషేధిస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ శిక్షల నుండి తప్పించుకోవాలంటే పిల్లలకు విద్యను అందించాల్సిందేనని స్పష్టం చేశారు.అదేవిధంగా, కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఎల్బీ నగర్ డివిజన్ అదనపు డీసీపీ కోటేశ్వరరావు మాట్లాడుతూ, బాల కార్మికత వల్ల చిన్నారులు వ్యసనాల బారిన పడే ప్రమాదం ఉందని, ఆ తరువాత నేరాల దిశగా అడుగులు వేయవచ్చని హెచ్చరించారు. తల్లిదండ్రులే తమ పిల్లల భవిష్యత్‌కు బాధ్యత వహించాలని అన్నారు.అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి. అశోక్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీలో ఎవరైనా చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కాలనీ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపీ శంకర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా టీపీసీసీ లీగల్ చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్, హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోడెం ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి బండి నరేష్, ఉపాధ్యక్షులు మేకల సతీష్, మాజీ కార్యదర్శి సంతోష్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు రాజేష్, జంగయ్య, సాయికుమార్, సైదులు, సతీష్, జయసుధ, పద్మజ, మేఘన, శృతి, సాంబశివరావు, నాగమణి, కాలనీ పెద్దలు తోర్పునూరి జంగయ్య గౌడ్, నాగవల్లి యాదగిరి, కస్తూరి రమేష్, అచ్చిని మహేష్, ఇతర సురక్ష సభ్యులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.





NN NEWS
నగరనిజం

నగరనిజం

14 శనివారం,జూన్,2025





















# నల్ల మాస మధుసూదన్ గౌడ్‌కు "శుభాకాంక్షలు వెల్లువ"

## పేద ప్రజలకు ఉచిత హెల్త్ క్యాంపు

బోడుప్పల్,భీమ్‌రెడ్డినగర్, జూన్,13, (నగర నిజం):మధు సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్ల మాస మధుసూదన్ గౌడ్ జన్మదిన వేడుకలు బోడుప్పల్ పరిధిలోని భీమ్ రెడ్డి నగర్ కమ్యూనిటీలో ఎంతో సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మధు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఉదయం నుంచే జన్మదిన వేడుకల శుభకార్యక్రమాలకు స్థానికులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మధుసూదన్ గౌడ్ అభిమానులు, కాలనీ ప్రజలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధుసూదన్ గౌడ్ సేవా దృక్పథానికి గుర్తుగా ఏర్పాటైన ఉచిత వైద్య శిబిరాన్ని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, "నల్ల మాస మధుసూదన్ గౌడ్ వ్యక్తిగత జన్మదినాన్ని సామాజిక సేవతో మిళితం చేస్తూ, పేదల ఆరోగ్య రక్షణ కోసం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం. ఆయనకు చిరకాల స్నేహం, సేవా మార్గం ఓ ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు.నల్ల మాస మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ, "జన్మదినాన్ని సంప్రదాయబద్ధంగా కాకుండా సామాజిక సేవతో మేళవించి జరుపుకోవడం నాకు ఆనందాన్ని కలిగిస్తుంది. ప్రతీ సంవత్సరం ఇలా సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని ప్రజల మధ్యే గడపాలని భావిస్తున్నాను. ఈ కృషి నా కుటుంబానికి, ట్రస్ట్ సభ్యులకు, సహచరులకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు.హెల్త్ క్యాంప్‌లో స్థానిక ప్రజలకు బీపీ, షుగర్, ఈసీజీ, జనరల్ చెకప్, కిడ్నీ టెస్టులు, ఫిజియోథెరపీ,కంటి,స్కిన్, వంటి సేవలు ఉచితంగా అందించారు. అనేకమంది వైద్యులు, నర్సులు శిబిరంలో సేవలందించారు. హెల్త్ క్యాంప్‌కు వచ్చిన లబ్ధిదారులు ఈ సేవలకు మెచ్చుకోలు తెలిపారు.జన్మదిన వేడుకలు సామాజిక సేవకు మద్దతు పలికే విధంగా జరగడంతో స్థానికులు మధుసూదన్ గౌడ్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. "ఈరోజు మా కాలనీలో ఒక పండుగ వాతావరణం నెలకొంది" అంటూ పలువురు స్థానికులు స్పందించారు.ఇలాగే మధుసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో విద్య, ఆరోగ్యం, యువత అభివృద్ధిపై మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ట్రస్ట్ సభ్యులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు రాపోలు రాములు, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, భీమ్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షుడు సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ గంగాధర్, ఎన్ఐఎన్ కాలనీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రటరీ నంగునూరు నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు, కాలనీ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



















Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE